ప్రజాశక్తి
శనివారం 29 జూన్ 2024 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

కొత్త ప్రభుత్వంలో ..

నేడు తొలి జడ్‌పి సమావేశం

- 10 మంది టిడిపి ఎమ్మెల్యేలు కొత్త సభ్యులు
- జడ్‌పి పాలకపక్ష రాజకీయ వ్యూహం ఏమిటన్నదే చర్చ
- ప్రస్తుతానికి తాగునీటి సమస్య, ఖరీఫ్ సాగు వంటివే కీలకం

ప్రజాశక్తి-ఒంగోలుబ్యూరో

జిల్లా పరిషత్‌లో ఇప్పటి వరకూ పాలకవర్గానికి తిరుగేలేదు. చేసిందే శాసనం.ఎందుకంటే అందరూ వైసిపి తరపున గెలిచిన జడ్‌పిటిసిలే. ఎంపిపిలు అదేపార్టీకి చెందినవారే. స్థానిక ఎన్నికల్లో టిడిపి దూరంగా ఉంది. దీంతో 56 స్థానాలూ వైసిపికి దక్కాయి. ఇప్పటి వరకూ చైర్‌పర్సన్‌గా ఉన్న బూచేపల్లి వెంకాయమ్మ హవాకు ఎదురు లేదనే చెప్పాలి. ఎన్నికలకు ముందు మార్పులు చేర్పులు చేయాలని భావించారు. ఎన్నికల తర్వాత ఆలోచిద్దామనే నిర్ణయానికి నేతలు రావడంతో ఆ ఎజండా వాయిదా పడింది. ఇపుడు దాని వ్యవహారమే లేదు. రాష్ట్రంలో అధికారం మారిపోయింది. వైసిపి ప్రతిపక్షం లోకి చేరింది. అయినప్పటికీ జడ్‌పిలో పూర్తి మెజార్టీ వైసిపికే ఉంది. అధికార యంత్రాంగం మాత్రం వారికి ఏ మేరకు సహకరిస్తుందన్నదే ప్రశ్న. దర్శి నుంచి గెలిచిన ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి చైర్‌పర్సన్ వెంకాయమ్మ కుమారుడుగా ఉన్నందున ఆయన పాత్ర కూడా ఇక నుంచి జడ్‌పిలో ప్రత్యక్షంగా పెరగనుంది. ఇతర ఎమ్మెల్యేలతో ఉన్న రాజకీయ సంబంధాలు,ఇతర సంబంధాల రీత్యా ఆయన జడ్‌పిని సజావుగా నడిపించే పంథాలో ఎంతో కొంత సఫలీకృతులయ్యే అవకాశాలు ఉన్నాయి. ఈవారంలో జరిగిన స్టాండింగ్ కమిటీ సమావేశాలకు కూడా పాలకపక్ష ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ఇపుడు జడ్‌పి సమావేశానికి ఉమ్మడి ప్రకాశంలో 10 మంది టిడిపి సభ్యులతోపాటు ఎంపీ కూడా కొత్తగా సభ్యులుగా హాజరు కానున్నారు. వీరిలో ఇద్దరు మంత్రులూ ఉన్నారు. ఇక వైసిపి నుంచి ఇద్దరు ఎమ్మెల్యేలు ఉన్నారు. జడ్‌పి పూర్తిగా వైసిపి సభ్యులతోనే నిండి ఉంది. ఎన్నికలకు ముందు నలుగురు జడ్‌పిటిసిలు టిడిపిలో చేరారు. వీరిపాత్ర ఎంత చాలా పరిమితంగానే కనిపిస్తోంది. జడ్‌పిలో టిడిపి పాత్ర ఎలా ఉంటుందనే దానిపైనే ఇపుడు చర్చ సాగుతోంది. అధికారులను తమకు అనుకూలమైనవారిని వేయించుకునేందుకు వీలుంది. అంతే తప్ప జడ్‌పి

2లో

కొత్త ప్రభుత్వంలో నేడు తొలి జడ్‌పి సమావేశం

(మొదటి పేజీ తరువాయి)

తీర్మానాలు లేకుండా ఏపనులూ చేయడానికి వీల్లేదు.ఏదైనా జడ్‌పిలోనే నిర్ణయం తీసుకోవాలి. అక్కడే చర్చ సాగాల్సి ఉంది. ఈ కారణాల రీత్యా ఇప్పటికిప్పుడు జడ్‌పిలో టిడిపి ఎమ్మెల్యేలు చేసేదేమీలేదు. జడ్‌పిలో ఏమైనా చట్ట విరుద్ధంగానో లేక అనుయాయులను ఎక్కువ ప్రాధాన్య తలు ఇస్తే వాటిపై గానీ గళం విప్పడానికి అవకాశం ఉంది. అంతే తప్ప అధికారమార్పిడికైతే ప్రస్తుతానికి ఎలాంటి అవకాశాల్లేవు. ఇక టిడిపి నుంచి ఎంత మంది ఎమ్మెల్యేలు హాజరవుతారనేదీ చూడాలి. మంత్రులు గొట్టిపాటిరవికుమార్, డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి వస్తారా? లేదా? అనేదీ చూడాలి.శుక్రవారం మంత్రి వీరాంజనేయస్వామి తన నియోజకవర్గం లోనే ఉన్నారు.ప్రస్తుతం జడ్‌పిలో ప్రస్తావనకు వచ్చే సమస్యలను పరిశీలిస్తే తాగునీటి సమస్య కొనసాగుతోంది. ఇప్పటికీ అనేక చోట్ల రవాణాతో నీళ్లను అందిస్తున్నారు. గ్రామీణ నీటిసరఫరా విభాగం అధికారులు కలెక్టరేట్‌లో కంట్రోల్ రూము కూడా ఏర్పాటు చేశారు. సమస్యను తమ దృష్టికి తీసుకురావాలని కోరుతున్నారు. గతంలో నీటి సరఫరా చేసినవారికి బిల్లులు ఇవ్వలేదు. వాళ్లంతా గగ్గోలుపెడుతున్నారు.వైసిపి కాంటాక్టర్లే కావడంతో వాళ్ల కథ కంచికి చేరినట్లేనంటున్నారు. ఇకపోతే ఖరీఫ్ సీజను మొదలు కావడంతో సాగుకు సంబంధించిన అంశాలు చర్చకు రానున్నాయి. రబీలో పంటలన్నీ పోయాయి. ఇటీవలే కేంద్ర బృందాలు వచ్చి దెబ్బతిన్న పంటలను పరిశీలించి వెళ్లాయి. వ్యవసాయశాఖ కూడా పరిహారం కోరుతూ రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపింది.నిధులు వస్తే రైతులకు పరిహారం ఇస్తారు. ఇక ప్రస్తుత సీజన్‌లో వర్షాలు కోసం ఎదురు చూస్తున్నారు. కొన్నిచోట్ల సాగు మొదలు కాలేదు. విత్తనాలు, ఎరువులు సిద్ధం చేయాల్సిన అవసరం ఉంది. వ్యవసాయశాక పరంగా అవసరాలను మంత్రుల వద్ద ఉంచాలి. రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందాల్సిన వాటిపై చర్చ సాగాలి. ఇక ఏఏ సమస్యలు తీవ్రంగా ఉన్నాయనేదీ సభ్యులు ప్రస్తావించే వాటిని బట్టే చూడాలి. ప్రభుత్వం మారాక శనివారం జరుగుతోన్న జడ్‌పి సమావేశం అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది.

చెరువు తూములను పరిశీలిస్తున్న ఇరిగేషన్ అధికారులు

చెరువు తూములు పరిశీలన

ప్రజాశక్తి-శింగరాయకొండ

మండల పరిధిలోని బింగినపల్లి చెరువు తూములు పూర్తిగా దెబ్బతిన్నాయి. దీంతో చెరువులో నీరు నిల్వ చేసుకొనేందుకు గత మూడేళ్లుగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతున్నారు. ఈ విషయం గురించి బింగినపల్లి రైతులు, టిడిపి నాయకుడు సన్నెబోయిన మాలకొండయ్య రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ, వద్ధులు వికలాంగులు,సచివాలయ, వాలంటరీ వ్యవస్థల శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి దష్టికి తీసుకెళ్లారు. స్పందించిన బ బింగినపల్లి చెరువును పరిశీలించాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. దీంతో ఇరిగేషన్ ఎఇ మధుబాబు, వర్క్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, బింగినపల్లి రైతులతో కలిసి దెబ్బతిన్న చెరువు తూములను శుక్రవారం పరిశీలించారు. తూముకు అడుగు బాగానే ఉండే చెక్కలు పూర్తిగా దెబ్బ తిన్నాయని వాటిని తొలగించి కొత్త వాటిని ఏర్పాటు చేయాలని అధికారులు తెలిపారు. రొయ్యల పరిశ్రమలకు సంబంధించిన నీరు, వ్యర్థాలు చెరువులోకి చేరుతున్నట్లు రైతులు తెలిపారు. చెరువులోకి ఉప్పునీరుతో పంటలను పండించుకోవడానికి ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. చెరువులోకి రొయ్యల చెరువుల నుంచి వ్యర్థాలు చేరకుండా చర్యలు చేపట్టాలని ఇరిగేషన్ అధికారులను రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకుడు సన్నెబోయిన మాలకొండయ్య, టిడిపి గ్రామ అధ్యక్షుడు పూడి రోసిరెడ్డి, రైతులు నూకసాని వెంకటేశ్వర్లు, మాదాల రాంబాబు, దాసూరి రామ్మూర్తి, నూకసాని శివకోటయ్య, అల్లడి ఏడుకొండలు, నూకసాని సుధాకర్, కోటేశ్వరరావు, నూకసాని పురుషోత్తం, రామలింగం శ్రీనివాసులు, బొడ్డు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

'నేను బడికి పోతా 'ర్యాలీ

ప్రజాశక్తి-ఒంగోలు : ప్రతి విద్యార్థి బడిలో ఉండే విధంగా చూడాలని ఒంగోలు ఎంఈఓ టి కిషోర్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని గుండాయపాలెంలో విద్యాప్రవేశం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో బడి ఈడు పిల్లలు బడిలో ఉండాలన్నారు. ప్రభుత్వం విద్యాప్రవేశం కార్యక్రమం ప్రవేశపెట్టిందని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రతి పిల్లాడు బడిలో ఉండే విధంగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఎంఒ రమేష్ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్యాలయం

కొలచనకోట - మద్దిపాడు మండలం

ఆర్.సి.నెం.02/2024 **టెండర్ ప్రకటన** ది : 25-06-2024

ప్రకాశం జిల్లా మద్దిపాడు మండలం కొలచనకోట గ్రామ పంచాయతీ నందు 2024 - 2025 సంవత్సరమునకు తేది. 01-07-2024 నుండి 30-06-2025 వరకు నిర్వహించుటకు గాను సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. కొలచన కోట గ్రామ పంచాయతీ కార్యదర్శిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు తేది. 29-06-2024 ఉదయం 10-00 గంటల నుండి 12-00 గంటల వరకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో టెండర్లు స్వీకరించబడి, అదేరోజు మధ్యాహ్నం 1-00 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును, టెండరు షెడ్యూల్ వివరాలు ప్రకారం షరతులు, నిబంధనలకులోబడి ధరావత్తు చెల్లించిన రసీదును టెండరు షెడ్యూలు కు జతపరచవలెను. ఏ కారణం చూపకనే టెండర్లు వాయిదా వేయుటకు, రద్దు పరచుటకు గ్రామ పంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు. ఎ మిగతా వివరములు కార్యాలయం పనిచేయు వేళలయందు అడిగి తెలుసుకోవచ్చును.

వ.నెం	పని వివరాలు	వర్తించు కాలము	సంఖ్య	ధరావత్తు
1.	టర్న్ కాక్	01-07-2024 నుండి 30-06-2025 వరకు	1	రూ 100
2.	స్వీపర్లు	01-07-2024 నుండి 30-06-2025 వరకు	1	రూ 100

షరతులు : 1. కాంట్రాక్ట్ ఒక సంవత్సర కాలం అనగా 01-07-2024 నుండి 30-06-2025 వరకు మాత్రమే అమలులో ఉండును.

2 . గ్రామ పంచాయతీ నిధుల సౌలభ్యతను బట్టి మాత్రమే వేతనములు చెల్లించబడును.

3 . పని సంతృప్తికరంగా లేనియెడల సదరు కాంట్రాక్టును రద్దు చేయు అధికారం గ్రామ పంచాయతీ వారికి కలదు.

సం/- **కె.సుసన్ రూత్,** పంచాయతీ కార్యదర్శి
కొలచనకోట గ్రామ పంచాయతీ,
మద్దిపాడు మండలం, ప్రకాశంజిల్లా

గ్రామ పంచాయతీ కార్యాలయం

మల్లవరం - మద్దిపాడు మండలం

ఆర్.సి.నెం.02/2024 **టెండర్ ప్రకటన** ది : 25-06-2024

ప్రకాశం జిల్లా మద్దిపాడు మండలం మల్లవరం గ్రామ పంచాయతీ నందు 2024 - 2025 సంవత్సరమునకు తేది. 01-07-2024 నుండి 30-06-2025 వరకు నిర్వహించుటకు గాను సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. మల్లవరం గ్రామ పంచాయతీ కార్యదర్శిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు తేది. 29-06-2024 ఉదయం 10-00 గంటల నుండి 12-00 గంటల వరకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో టెండర్లు స్వీకరించబడి, అదేరోజు మధ్యాహ్నం 1-00 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును, టెండరు షెడ్యూల్ వివరాలు ప్రకారం షరతులు, నిబంధనలకులోబడి ధరావత్తు చెల్లించిన రసీదును టెండరు షెడ్యూలు కు జతపరచవలెను. ఏ కారణం చూపకనే టెండర్లు వాయిదా వేయుటకు, రద్దు పరచుటకు గ్రామ పంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు. ఎ మిగతా వివరములు కార్యాలయం పనిచేయు వేళలయందు అడిగి తెలుసుకోవచ్చును.

వ.నెం	పని వివరాలు	వర్తించు కాలము	సంఖ్య	ధరావత్తు
1.	టర్న్ కాక్	01-07-2024 నుండి 30-06-2025 వరకు	1	రూ 100
2.	స్వీపర్లు	01-07-2024 నుండి 30-06-2025 వరకు	1	రూ 100
3.	ఎలక్ట్రీషియన్	01-07-2024 నుండి 30-06-2025 వరకు	1	రూ 100

షరతులు : 1. కాంట్రాక్ట్ ఒక సంవత్సర కాలం అనగా 01-07-2024 నుండి 30-06-2025 వరకు మాత్రమే అమలులో ఉండును.

2. గ్రామ పంచాయతీ నిధుల సౌలభ్యతను బట్టి మాత్రమే వేతనములు చెల్లించబడును.

3. పని సంతృప్తికరంగా లేనియెడల సదరు కాంట్రాక్టును రద్దు చేయు అధికారం గ్రామ పంచాయతీ వారికి కలదు.

సం/- **ఎస్.నీలిమ,** పంచాయతీ కార్యదర్శి
మల్లవరం గ్రామ పంచాయతీ,
మద్దిపాడు మండలం, ప్రకాశంజిల్లా

గ్రామ పంచాయతీ కార్యాలయం

వెల్లంపల్లి - మద్దిపాడు మండలం

ఆర్.సి.నెం.03/2024 **టెండర్ ప్రకటన** ది : 25-06-2024

ప్రకాశం జిల్లా మద్దిపాడు మండలం వెల్లంపల్లి గ్రామ పంచాయతీ నందు 2024 - 2025 సంవత్సరమునకు తేది. 01-07-2024 నుండి 30-06-2025 వరకు నిర్వహించుటకు గాను సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. వెల్లంపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు తేది. 29-06-2024 ఉదయం 10-00 గంటల నుండి 12-00 గంటల వరకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో టెండర్లు స్వీకరించబడి, అదేరోజు మధ్యాహ్నం 1-00 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును, టెండరు షెడ్యూల్ వివరాలు ప్రకారం షరతులు, నిబంధనలకులోబడి ధరావత్తు చెల్లించిన రసీదును టెండరు షెడ్యూలు కు జతపరచవలెను. ఏ కారణం చూపకనే టెండర్లు వాయిదా వేయుటకు, రద్దు పరచుటకు గ్రామ పంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు. మిగతా వివరములు కార్యాలయం పనిచేయు వేళలయందు అడిగి తెలుసుకోవచ్చును.

వ.నెం	పని వివరాలు	వర్తించు కాలము	సంఖ్య	ధరావత్తు
1.	టర్న్ కాక్	01-07-2024 నుండి 30-06-2025 వరకు	1	రూ 100
2.	స్వీపర్లు	01-07-2024 నుండి 30-06-2025 వరకు	1	రూ 100
3.	ఎలక్ట్రీషియన్	01-07-2024 నుండి 30-06-2025 వరకు	1	రూ 100

షరతులు : 1. కాంట్రాక్ట్ ఒక సంవత్సర కాలం అనగా 01-07-2024 నుండి 30-06-2025 వరకు మాత్రమే అమలులో ఉండును.

2. గ్రామ పంచాయతీ నిధుల సౌలభ్యతను బట్టి మాత్రమే వేతనములు చెల్లించబడును.

3. పని సంతృప్తికరంగా లేనియెడల సదరు కాంట్రాక్టును రద్దు చేయు అధికారం గ్రామ పంచాయతీ వారికి కలదు.

సం/- **సిహెచ్.మాధవి,** పంచాయతీ కార్యదర్శి
వెల్లంపల్లి గ్రామ పంచాయతీ,
మద్దిపాడు మండలం, ప్రకాశంజిల్లా

అత్యాచారం, హత్యకేసును ఛేదించిన

పోలీసు సిబ్బందికి అభినందనలు

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

చీరాలరూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఈపురుపాలెంలో సంచలనం కలిగించిన యువతిపై అత్యాచారం, హత్య కేసును త్వరిత గతిన ఛేధించిన పోలీస్ అధికారులు, సిబ్బందిని ఎస్‌పి వకుల్ జిందాల్ శుక్రవారం అభినందించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ మాట్లాడుతూ యువతిపై, అత్యాచారం, హత్య కేసును ఛేధించడానికి పోలీసులకు ఎలాంటి ఆధారాలు లభించలేదన్నారు. అయినప్పటికీ ఈ కేసును సవాలుగా తీసుకొని అడిషనల్ ఎస్‌పి, చీరాల, బాపట్ల డిఎస్‌పిల పర్యవేక్షణలో 10 మంది సిఐల ఆధ్వర్యంలో 10 ప్రత్యేక బందాలను ఏర్పాటు చేసి ఘటన జరిగిన 36 గంటల లోపు కేసును ఛేదించినట్లు తెలిపారు. నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. కేసు దర్యాప్తులో ఎలాంటి క్లూస్ లేనప్పటికీ సవాలుగా తీసుకొని సిబ్బంది వారికి అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించారన్నారు. అందు వల్లే నేరం జరిగిన 36 గంటలలోపే కేసును చేధించినట్లు తెలిపారు. ఇదే స్పూర్తితో కేసు దర్యాప్తు వేగవంతంగా నిర్వహించి భౌతిక సాక్షాధారాలను, నిపుణుల నివేదికను త్వరితగతిన పొంది ఒకదానికొకటి క్రోడీకరించుకుని సంబంధిత న్యాయస్థానంలో నిందితులపై అభియోగ పత్రం దాఖలు

ప్రశాంసా పత్రాలు అందుకున్న పోలీసు సిబ్బందితో ఎస్‌పి వకుల్ జిందాల్

చేయాలని సూచించారు. న్యాయస్థానంలో కేసు విచారణ వేగవంతంగా జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు కేసు విచారణను పర్యవేక్షించాలని పోలీస్ అధికారులకు తెలిపారు. నేరానికి పాల్పడిన నిందితులను న్యాయస్థానంలో కఠిన శిక్ష పడేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అప్పుడే బాధితులకు న్యాయం జరుగు తుందన్నారు. తొలుత కేసును త్వరితగతిన చేధిం చేందుకు కృషి చేసిన 21 మంది పోలీస్ అధికారులు, సిబ్బందిని ఎస్‌పి క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ప్రత్యేకంగా అభినందించి, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఎస్‌పి అభినందించిన వారిలో చీరాల డిఎస్‌పి బి.ప్రసాద్, బాపట్ల డిఎస్‌పి సిహెచ్. మురళీకష్ణ, ఎస్‌బి సిఐ వి.మల్లికార్జునరావు, చీరాల టూటౌన్ సిఐ జి.సోమశేఖర్, చీరాల రూరల్ సర్కిల్ సిఐ ఎన్.సత్యనారాయణ, సంతమాగులూరు సిఐ కె.నరసింహారావు, బాపట్ల రూరల్ సర్కిల్ సిఐ హజరత్ బాబు, బాపట్ల రూరల్ సిఐ వై.శ్రీహరి, చీరాల ఒన్ టౌన్ ఎఎస్ఐ పి.సుబ్బారావు, చీరాల ఒన్‌టౌన్ హెచ్‌సి యు.లక్ష్మీ నారాయణ, ఎస్‌బి హెడ్ కానిస్టేబుళ్లు ఎస్.శివ ప్రసాదరావు, ఎం.శ్రీనివాసరావు, సిహెచ్. నాగరాజు, చీరాల 1 టౌన్ పిసి పి.కష్ణ, చీరాల టూ టౌన్ పిసి ఎం.శ్రీనివాస్, చీరాల రూరల్ పిసిలు డి.కపారావు, ఎన్.వెంకటేశ్వర్లు, కురిచేడు పిసి బి.విజయ్ కుమార్, చీరాల ఒన్ టౌన్ పిసి కె.సుబ్బారావు, చీరాల ఒన్‌టౌన్ హెచ్‌జిలు ఎస్‌కె.అబ్దుల్ రౌఫ్, కె.పరమేశ్వరరావు తదితరులు ఉన్నారు.

ఉత్తమ విద్యాబోధనే ధ్యేయం

తూము రాజగోపాల్‌రెడ్డి, కరస్పాండెంట్, కిజిజి ఉన్నత పాఠశాల

ప్రజాశక్తి-దర్శి

అత్యున్నత స్థాయి గుణాత్మక విద్యను అందించటమే తమ లక్ష్యమని దర్శిలోని కిజిజి హైస్కూల్ కరస్పాండెంట్ తూము రాజగోపాల్‌రెడ్డి అన్నారు. విద్య ప్రత్యేక సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించడంలో జిల్లా రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించే లక్ష్యంగా మా ఉపాధ్యాయుల కృషి అభినందనీయమన్నారు. విద్యలో ఏమాత్రం రాజీ పడక అత్యున్నత స్థాయి ప్రమాణాలతో బోధన చేస్తూ అద్భుత ప్రణాళికలతో క్రమశిక్షణ కలిగిన విలువలతో కూడిన గుణాత్మక విద్యను అందించటమే తమ లక్ష్యమని తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులను కార్పొరేట్ స్థాయిలో విద్యాబోధన చేసి రాష్ట్రస్థాయిలో గత ఏడాది మొదటి ర్యాంకు సాధించినట్లు ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు విద్యా బోధన చేసేందుకు తక్కువ ఫీజులతో అత్యున్నత నాణ్యమైన విద్యను అందిస్తూ పోటీ ప్రపంచంలో కిజిజి ఉన్నత పాఠశాల పోటీ పడుతోందన్నారు. 2009లో స్థాపించిన మా పాఠశాల అంచలంచెలుగా అభివృద్ధి చెందుతూ నేడు రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకును సాధించే స్థాయికి ఎదగటానికి ఉపాధ్యాయుల అవిరళ కృషి, విద్యార్థుల పట్టుదల ఇందుకు నిదర్శనం అన్నారు. ఐఐటి కాన్సెప్ట్‌తో వివిధ పరీక్షలకు సంబంధించిన శిక్షణ కూడా అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. పాఠశాలలో వినోదంతో పాటు మంచి విద్యార్థులుగా తీర్చిదిద్దేందుకు జ్ఞాన సముపార్జన లక్ష్యసాధన కోసం అంతా శ్రమిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే మా విద్యార్థులు అనేకమంది డాక్టర్లుగా, ఇంజనీర్లుగా, లాయర్లుగా అనేక రంగాల్లో ముందున్నారన్నారు.



తూతూమంత్రంగా సామాజిక తనిఖీ ప్రజావేదిక

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మండల పరిషత్ కార్యాలయం వద్ద శుక్రవారం సామాజిక తనిఖీ ప్రజావేదిక సభ శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డ్వామా పీడీ అర్జున్ రావు హాజరయ్యారు. గ్రామాల వారిగా సోషల్ ఆడిట్ జరిగిన తీరును సభలో వెల్లడించారు. బింగినపల్లి గ్రామం నుంచి మొదలుపెట్టగా అక్కడ పనులు చేశారు కానీ కొలతల్లో ఇబ్బందులు ఉన్నాయని వెల్లడించారు. పనికి కొలతలకు తేడాలు ఉన్నాయని, దీనిని సరి చేయలేదని వివరించారు. చెరువుల్లో చేపట్టిన పనుల్లో జెసిబిలను వినియోగించారని వివరించారు. సభ అనంతరం ప్రాజెక్ట్ డైరెక్టర్ అర్జున రావు మాట్లాడుతూ అధికారులకు సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహిస్తున్నారన్న ఆలోచన కూడా లేకుండా నివేదికలతో వచ్చారని, కొంతమంది నుంచి రికవరీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అధికారి పి ఝాన్సీరాణి, ఏపీడీ వెంకటస్వామి, అంబుడ్స్‌మన్ శ్రీకాంత్‌రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు నగేష్ కుమారి, షేక్ జమీ ఉల్లా, ఏపీవో సుధాకర్, పంచాయతీరాజ్ ఏఈ కోట శ్రీహరి, పాకల సర్పంచ్ సైకం చంద్రశేఖర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

తాగునీటికోసం ధర్నా

ప్రజాశక్తి-పెద్దదోర్నాల : పెద్దదోర్నాల పట్టణంలో నీటి కోసం ఖాళీ బిందెలతో మహిళలు రోడ్డెక్కారు. శుక్రవారం నటరాజ్ సెంటర్‌లో వెచ్చా వెంకట సుబ్బయ్య ఒకటి, రెండో బజార్‌లకు చెందిన మహిళలు ధర్నా నిర్వహించారు. నీళ్ల లేక అవస్థలు పడుతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నీళ్లు తోలేందుకు అనుమతులిచ్చినా రాజకీయ ఎత్తుగడలతో వైసీపీ, టిడిపిలు తమను ఇరకాటంలో పెడుతున్నారని వాపోయారు. ధర్నా చేస్తున్న మహిళల దగ్గరకు పోలీసులు వచ్చి సమస్యను పరిష్కరించేలా కృషి చేస్తామని మహిళలకు సర్ది చెప్పారు. ధర్నాను విరమించాలని కోరారు. దీంతో మహిళలు నటరాజ్ సెంటర్‌లో ధర్నాను విరమించి పంచాయతీ కార్యాలయం దగ్గరకు వెళ్లి నిరసన వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యదర్శి మోహన్‌రావు సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని చెప్పడంతో మహిళలు శాంతించారు. నిరసనను విరమించారు.

అమ్మ ఫౌండేషన్ ఆర్థిక సాయం

ప్రజాశక్తి-కొమరోలు : కొమరోలు మండలం తాటిచెర్ల పంచాయతీలో నివాసముంటున్న పళ్లల భాగ్యమ్మ భర్త చనిపోయి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతోంది. ఈ విషయాన్ని గ్రామస్తులు అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బొనేని వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకువచ్చారు. అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బొనేని వెంకటేశ్వర్లు గతంలో ఇచ్చిన మాట ప్రకారం శుక్రవారం వారి నివాసానికి వెళ్లి ఆమెను పలకరించి అమ్మ ఫౌండేషన్ టీం సభ్యుల సహకారంతో ఐదువేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పందిళ్ల నాగార్జున, బుడయ్య, రవితేజ, రంగమ్మ, వెంకటస్వామి, తిరుమలయ్య, బాలసుబ్బయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన నాయకులు

ప్రజాశక్తి-సంతనూతలపాడు

మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ ఆఫీసులో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా పల్లా శ్రీనివాసరావు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి శుక్రవారం టిడిపి సంతనూతలపాడు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర హోమ్ మినిస్టర్ వంగలపూడి అనితను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి అడకా స్వాములు, టిడిపి సంతనూతలపాడు మండల అధ్యక్షులు మద్దినేని హరిబాబు, బాపట్ల పార్లమెంట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రావులపల్లి సురేష్‌బాబు, నాయకులు నల్లగట్ల సుబ్బారావు, డి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

నిధుల గోల్‌మాల్‌పై నివేదిక

ప్రజాశక్తి-మద్దిపాడు

మద్దిపాడు మండలం దొడ్డవరం పంచాయతీలో జరిగిన నిధుల గోల్‌మాల్‌పై ఇఒపిఆర్‌డి రఘుబాబు ఉన్నతాధికారులకు నివేదిక అందజేశారు. పంచాయతీలో నీటి పన్నుల వసూలు వ్యవహారంలో లక్షలాది రూపాయలు గోల్‌మాల్ అయ్యాయి. ఉన్నతాధికారులకు తెలియకుండా పబ్లిక్ వాటర్ స్కీమ్‌ను పంచాయతీ స్వాధీనం చేసుకుంది. సర్పంచి, అప్పటి గ్రామ కార్యదర్శి షేక్ జానీబాషా పబ్లిక్ వాటర్ స్కీమ్ పేరిట బ్యాంకులలో జాయింట్ ఖాతా తెరిచారు. కార్యదర్శి హయాంలో రూ.26 లక్షలు వసూలు చేశారు. అందులో రూ.11 లక్షలు ప్రైవేటు ఖాతాలో జమ చేశారు. గ్రామ పంచాయతీ ఖాతాలో రూ.90 వేలు జమ చేశారు. సుమారు రూ.14 లక్షలు గోల్‌మాల్ అయ్యాయి. ఈ ఘటనపై అధికారులు ఫిర్యాదులు అందాయి. అధికారులు ఆదేశాల మేరకు ఇఒఆర్‌డి విచారణ జరిపి. నివేదికను ఉన్నతాధికారులకు పంపారు.

ఎమ్మెల్యేను కలిసిన విఒఎలు

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

వివోఏలు అందరూ కష్టపడి పని చేసి నిజాయితీగా పేదలకు సేవ చేయాలని కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సూచించారు. తనను గౌరవంగా మర్యాదపూర్వకంగా కలవటానికి వచ్చిన హనుమంతుడుపాడు మండలం వివోఏలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తాను పదవి వ్యామోహంతో ఎమ్మెల్యేగా గెలవలేదని, కనిగిరి నియోజకవర్గ ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతోటి ఎన్నికల్లో పోటీ చేసి గెలిచినట్లు తెలిపారు. విఒఎలు కూడా నిజాయితీగా కష్టపడి పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని సూచించారు. కార్యక్రమంలో రాణి, మనీషా, సిద్దమ్మ, కుమారి, రేవతి, భాగ్యమ్మ, రాములమ్మ, రూతమ్మ తదితరులు పాల్గొన్నారు.

నర్సరీల్లో తనిఖీ

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి మండలం చినఇర్లపాడు పరిధిలో ఉన్న నర్సరీలను శుక్రవారం కనిగిరి ఉద్యానశాఖాధికారి ఎం అంజలీబాయి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొత్తగా నర్సరీలు మొదలుపెట్టిన వారు నర్సరీ యాక్ట్ ప్రకారం లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. విత్తనాల రసీదులు, నారు మొక్కల స్టాక్, కొనుగోలు, అమ్మకం బిల్లుల రిజిస్టర్లు తప్పనిసరిగా ఉండాలన్నారు. అన్ని వివరణలు రిజిస్టర్లలో నమోదు చేయాలన్నారు. రైతులకు నారు మొక్కలు విక్రయించే సమయంలో షేడ్ నెట్ నర్సరీ నిర్వాహకులు తప్పనిసరిగా రైతులకు రసీదులు అందజేయా లన్నారు. నాణ్యమైన విత్తనాలనే విక్రయించాలన్నారు.

సాయి కుమార్‌కు సన్మానం

ప్రజాశక్తి-కొండపి

రైతుల సమస్య తెలుసుకొని వెంటనే వాటిని పరిష్కరించే విధంగా ప్రతి అధికారి పని చేయాలని, అదే బాటలో సీనియర్ గ్రేడింగ్ అధికారి సాయికుమార్ పని చేశారని వేలం నిర్వహణాధికారి జి సునీల్‌కుమార్ అన్నారు. శుక్రవారం కొండపి పొగాకు వేలం కేంద్రంలో సీనియర్ గ్రేడింగ్ అధికారి సాయికుమార్ ఉద్యోగ విరమణ సభ నిర్వహించారు. అనంతరం సాయికుమార్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పొగాకు బోర్డు మాజీ సెక్రటరి ఎస్ మధుసూదనరావు, బోర్డు మెంబర్ బొడ్డపాటి బ్రహ్మయ్య, ఎరువుల కమిటీ అధ్యక్షులు కొల్లూరి హరిబాబు పాల్గొన్నారు.

సిఐ శ్రీరాం నాయక్‌కు సన్మానం

ప్రజాశక్తి-పామూరు

పామూరు సిఐ శ్రీరాం నాయక్‌ను టిడిపి నాయకులు పారిశ్రామికవేత్త యారవ శ్రీనివాసులు శుక్రవారం కార్యాలయంలో శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో పామూరు మాజీ సర్పంచ్ సోమిశెట్టి వెంకటనారాయణ, టిడిపి నాయకులు మొబీనా, మౌలాలి, కవులూరి రామతుల, ప్రజలు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-టంగుటూరు

గత ప్రభుత్వంలో విఆర్‌ఎలకు చాలా అన్యాయం జరిగిందని విఆర్‌ఎల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు వివేకానంద ఆవేదన వ్యక్తం చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో సంఘం మండల అధ్యక్షుడు అయినంపూడి సుందరరావు అధ్యక్షతన శుక్రవారం సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా వివేకానంద మాట్లాడుతూ 2014లో అప్పటి ప్రభుత్వం విఆర్‌ఎలకు రూ.4,000 వేతనం, డిఎ పెంచినట్లు తెలిపారు. పెంచిన డిఎను చూసి ఓర్వలేని గత వైసిపి ప్రభుత్వం పైశాచికంగా ఒక్కొక్క విఆర్‌ఎ నుంచి రూ.15,000 నుంచి రూ.18,000 వరకు సుమారుగా రూ.250 కోట్లు వరకు రివర్స్ డిఎ పేరుతో వసూలు చేసిందన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ, ప్రభాకర్, సుజాల, మాధవి, ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

బాలుర వసతి గృహంలో తనిఖీ

ప్రజాశక్తి-కనిగిరి

షెడ్యూల్ తెగల పిల్లలకు గురుకుల పాఠశాలలు వరమని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. శుక్రవారం కనిగిరి పట్టణంలోని శివనగర్ కాలనీలో ఉన్న షెడ్యూల్ తెగల బాలుర వసతి గృహంలో శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహం పరిసరాలు, పారిశుధ్యాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి వసతి గృహంలో భోజన సదుపాయం, ఇతర సౌకర్యాల గురించి విచారించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ చదువుకు పేదరికం అడ్డు కాకూడదు ప్రభుత్వాలు ఎన్నో పథకాలు పెట్టి విద్యాభివృద్ధికి కృషి చేయడం చాలా సంతోషమని ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలన్నీ విద్యార్థులు ఉపయోగించుకోవాలన్నారు. ఈ పాఠశాలలో చేరితే అన్ని ఉచితంగా ప్రభుత్వం అందిస్తూ ఉన్నాయని ప్రతి ఒక్క విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ గురుస్వామి రెడ్డి ఎఎన్‌ఎం వాసు వ్యాయామ ఉపాధ్యాయులు చిన్న ప్రసాద్ పాల్గొన్నారు.

రెండు ఇళ్లలో చోరీ

- బంగారం, నగదు అపహరణ

ప్రజాశక్తి-పంగులూరు: మండల పరిధిలోని ముప్పవరం గ్రామంలో దొంగలు శుక్రవారం హల్‌చల్ చేశారు. పట్టపగలే రెండిళ్లలో చోరీకి పాల్పడ్డారు. బంగారం, నగదు అపహరించారు. తొలుత దొడ్డ నాగేంద్రం ఇంటిలో చోరీకి పాల్పడ్డారు. నాగేంద్ర ఉదయం 9 గంటలకు పనికి వెళ్లి మధ్యాహ్నం ఒంటిగంటకు ఇంటికి వచ్చింది. ఆ సమయంలో ఇంట్లోని సామానంతా చిందరవందరగా పడి ఉన్నాయి. బీరువా పగలగొట్టి ఉంది. అందులో దాచిన రూ.45 వేల నగదు, రెండు ఉంగరాలు దొంగలు తీసుకెళ్లినట్లు బాధితురాలు తెలిపింది. ఇదే గ్రామానికి చెందిన జగనన్న కాలనీలో నివాసం ఉంటున్న వినోద్ కుమార్ ఇంట్లో కూడా దొంగలు పడ్డారు. అలమరలో దాచిన రూ.17 వేల నగదును దొంగలు తీసుకెళ్లారు. బాధితులు స్థానిక పోలీసులు ఫిర్యాదు చేశారు.

30 ఉచిత మెగా వైద్య శిబిరం

ప్రజాశక్తి-దర్శి : డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆధ్వర్యంలో ఈ నెల 30వ తేదీ ఆదివారం స్థానిక ప్రభుత్వ హైస్కూల్‌లో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు డాక్టర్ లలితసాగర్ కడియాల తెలిపారు. ఈ వైద్యశిబిరం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరుగుతుందని అన్నారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు (జనరల్ సర్జన్) కడియాల హాస్పిటల్, నరసరావుపేట వారు హెర్నియా, అపెండిక్స్, థైరాయిడ్, ఫైల్స్, కడుపులో కణితులు సమస్యలు చూస్తారని తెలిపారు. డాక్టర్ లలిత్ సాగర్ కడియాల, యూరాలజీ వారు కిడ్నీ రాళ్లు, ప్రోస్టేట్ గ్రంధి సమస్యలు, మూత్ర సమస్యలు చూస్తారన్నారు. డాక్టర్ లక్ష్మీ గొట్టిపాటి గైనకాలజీ, కడియాల హాస్పిటల్, నరసరావుపేట వారు గర్భిణులు, సంతానలేమి, గర్భ సంచిలో కణితులు, నెలసరి సమస్యలు చూస్తారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని

నిందితుడికి నాలుగేళ్ల జైలు

ప్రజాశక్తి-పెద్దదోర్నాల : మండలంలోని తుమ్మలబైలు చెంచుగూడేనికి చెందిన భూమని వెంకటేశం అలియాస్ సుబ్బారెడ్డికి మార్కాపురం అసిస్టెంట్ సెషన్స్ కోర్టు జడ్జి బి దేవేందర్‌రెడ్డి నాలుగు సంవత్సరాలు జైలు శిక్షతో పాటు రూ.వెయ్యి జరిమానాను శుక్రవారం విధించారు. పెద్దదోర్నాల పోలీస్ స్టేషన్‌లో 2017 నవంబర్ 7వ తేదీన చెక్‌పోస్టు డ్యూటీలో ఉన్న షేక్ ఖాజామొద్దీన్, చక్రాల కోటిలింగం, అమ్మిరెడ్డి రామిరెడ్డిలతో ముద్దాయి భూమని వెంకటేశం గొడవపడ్డాడు. చెక్‌పోస్టులోని సీసీ కెమెరాలు, ఫర్నిచర్‌ని ధ్వంసం చేసి చక్రాల కోటిలింగంను గొడ్డలితో నరికి గాయపరచగా వారు పెద్దదోర్నాల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అప్పటి ఎస్ఐ రామకోటయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. ఈ క్రమంలో మార్కాపురం అసిస్టెంట్ సెషన్స్ కోర్టులో జడ్జి బి దేవేందర్‌రెడ్డి ముద్దాయికి నాలుగు సంవత్సరాలు జైలు శిక్షతో పాటు రూ.వెయ్యి జరిమానా విధించారు. ముద్దాయిని నెల్లూరు సెంట్రల్ జైలుకు పంపారు. పిపిగా గాంధీరెడ్డి వాదించారు.

కలెక్టర్‌కు అభినందనలు తెలుపుతున్న నాయకులు

కలెక్టర్‌కు అభినందనలు

ప్రజాశక్తి- ఒంగోలు కలెక్టరేట్ : జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాను నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు షేక్ కాలేషా ఆధ్వర్యంలో వికలాంగుల సంఘం నాయకులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. వికలాంగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్‌ను కోరారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు బాణావతే వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షుడు షేక్ నజీర్ బాషా, రాజేష్ తదితరులు ఉన్నారు.

రాజకీయ కారణాలతో భౌతిక దాడులు దుర్మార్గం

కూల్చిన విలేఖరి ఇంటిని పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - చెరుకుపల్లి

రాజకీయ కారణాలతో దాడులు, ప్రతిదాడులు దుర్మార్గమని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ మణిలాల్ అన్నారు. ఇటీవల జరిగిన సంఘటనల సందర్భంగా రాజకీయ దాడుల్లో గాయపడిన రాంబట్లపాలెం గ్రామానికి చెందిన దళిత యువకుడు చేబ్రోలు రాజ్‌కుమార్, చెరుకుపల్లికి చెందిన విలేఖరి యెనుమల వెంకటేశ్వరరావు గౌడ్‌కు చెందిన ఇళ్లు కూల్చివేసిన నేపథ్యంలో ఆయన కుటుంబాన్ని సిపిఎం, ప్రజా సంఘాల నేతలు శుక్రవారం పరామర్శించారు. దాడుల గురించి ఇటీవల సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా వచ్చిన నేపథ్యంలో సిపిఎం నాయకులు పరామర్శించారు. ఈసందర్భంగా సిపిఎం నేత మణిలాల్ మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం కూటమికి అత్యధిక మెజార్టీ సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన నేపథ్యంలో రేపల్లె నియోజకవర్గంలో 3వసారి అత్యధిక మెజార్టీతో తెలుగుదేశం గెలిచిన సందర్భంలో అధికార తెలుగుదేశం, ప్రతిపక్ష వైసిపిలో కింది స్థాయి నాయకుల రెచ్చగొట్టే వ్యాఖ్యలు ఇటువంటి వివాదాలకు కారణం అవుతున్నాయని అన్నారు. దీని వలన సామాన్య ప్రజానీకం ఇబ్బందులకు గురవుతుందని అన్నారు. నిజాంపట్నం మండలం కళ్లిఫలం గ్రామంలో ప్రారంభమైన దాడులు, అన్ని ప్రాంతాల్లో కొనసాగుతున్నాయని అన్నారు. దీనిని అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ దాడులు ఇలాగే కొనసాగితే ప్రశాంతంగా ఉండే రేపల్లె ప్రాంతంలో విపరీతమైన ఘర్షణ వాతావరణం నెలకొంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. గొడవలు చెలరేగే అవకాశం ఉంటుందని అన్నారు. వీటిని ప్రతి ఒక్కరూ ఖండించాలని కోరారు. దాడుల్లో నష్టపోయిన వారిని ఆదుకోవాలని కోరారు. వారికి జరిగిన నష్టాన్ని చెల్లించాలని, దాడులకు గురైన వారికి వైద్య సదుపాయం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం చెరుకుపల్లి మండల కార్యదర్శి కె శరత్ బాబు, జి దానియేల్, బి రమేష్ బాబు, కె అగస్టీన్, కుల వివక్ష వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు, న్యాయవాది కె ప్రతాప్ పాల్గొన్నారు.

బాధితులను పరామర్శిస్తున్న సిపిఎం నాయకులు

రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తే పీడీ యాక్టు

ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ

ప్రజాశక్తి - బాపట్ల

రేషన్ బియ్యం అక్రమంగా తరలించే వారిపై పీడీ యాక్ట్ పెట్టడానికైనా వెనుకా డబోమని శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. కమ్మ జన సేవా సమితి కళ్యాణ మండపంలో రైస్ మిల్లర్లు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి ఆయన హాజరయ్యారు. నల్లమల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన సభలో రైస్ మిల్లర్లు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను ఆయనకు వివరించారు. సానుకూలంగా స్పందించిన ఆయన మాట్లాడుతూ తనకు సన్మానాలు చేయవద్దని కోరారు. మున్సిపాలిటీ అప్పుల్లో ఉందని, సన్మానాలకు అయ్యే ఖర్చును బాపట్ల మున్సిపాలిటీకి విరాళంగా అందించి పురపాలక సంఘం అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. కోనా రఘుపతికి సన్మానాలు చేసి ఆయనను పంపించి తనకు సేవ చేయడానికి అవకాశం ఇచ్చారని అన్నారు. నిజాయితీగా పని చేస్తానని అన్నారు. తను ఏదైనా తప్పు చేస్తే తనను ప్రశ్నించండని అన్నారు. కార్యక్రమంలో యార్లగడ్డ లక్ష్మీనారాయణ, నామ వెంకట శివన్నారాయణ, గోలపల శ్రీనివాసరావు, మామిడి రమేష్, ముక్కామల శివ, కావూరి శ్రీనివాసరెడ్డి, బుర్లె రామసుబ్బారావు, నరాలశెట్టి ప్రకాశరావు, ఎస్‌విఆర్ కుమార్, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

నరేంద్ర వర్మను సన్మానిస్తున్న రైస్ మిల్లర్లు

జమ్ములపాలెం హైస్కూల్లో కళావేదిక ప్రారంభం

ప్రజాశక్తి - బాపట్ల

పాత తరం సినీ నిర్మాత, చెరువు జమ్ములపాలెం గ్రామానికి చెందిన పువ్వాడ ఏకాంబరేశ్వరరావు గ్రామంలోని జెడ్‌పి ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఆయన సొంత నిధులు రూ.2.20లక్షలతో కళా వేదిక నిర్మించారు. కళా వేదిక నిర్మాణ దాత ఏకాంబరేశ్వరరావు తన సతీమణి అమరేశ్వరితో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు ఆయన దాతృత్వాన్ని కొనియాడారు. సినీరంగంలో అగ్ర నటీనటులను పరిచయం చేసిన ఘనత ఏకాంబరేశ్వరావుకే దక్కిందని పేర్కొన్నారు. ఏకాంబరేశ్వర దంపతులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఇనగంటి హేమలతరాణి, ఇనగంటి అంకినీడు ప్రసాద్, పంగులూరి శ్రీనివాసరావు, చెన్నుపాటి కిషోర్ బాబు, యార్లగడ్డ హరిబాబు, రామినేని శ్రీనివాసరావు, పువ్వాడ దుర్గప్రసాద్, పువ్వాడ బసంత్ కుమార్, కొమ్మినేని శ్రీనివాసరావు, వంకాయల హరిబాబు, పాఠశాల హెచ్‌ఎం వివి కృష్ణారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పువ్వాడ దంపతులను సన్మానిస్తున్న గ్రామస్తులు

పాఠశాలల్లో ఎంఈఓ తనిఖీ

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని వివిధ గ్రామాల్లోని మండల పరిషత్ పాఠశాలల్లో విద్యా శాఖ అధికారులు పులి లాజర్, నీలం దేవరాజ్ శుక్రవారం విస్తృత తనిఖీలు చేశారు. పెదపులి వర్రు గ్రామ పంచాయతీలోని కోళ్లపాలెం గ్రామంలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. నిర్వాహకులకు తగిన సూచనలు, సలహాలు చేశారు. ప్రభుత్వం ప్రకటించిన మెను ప్రకారం విద్యార్థులకు భోజనం వండి వడ్డించాలని సూచించారు. అక్కివారిపాలెం గ్రామంలోని పాఠశాల తనిఖీ చేసి విద్యార్థులతో కొద్దిసేపు ముచ్చటించారు. పాఠ్య పుస్తకాల్లోని పాఠాలను చదివించారు. ఉపాధ్యాయులు క్రమం తప్పకుండా పాఠశాలకు విధులకు హాజరై విద్యార్థులకు ఉత్తమ విద్యా బోధన అందించాలని కోరారు. నాడు నేడు పనులు జరుగుతున్న మరో పాఠశాలను కూడా ఆయన తనిఖీ చేసి జరిగే పనుల విధి విధానాలను పరిశీలించారు. ఈపాటికే జరుగుతున్న పనులను నిర్వాహకులు త్వరిత గతిన పూర్తి చేయాలని ఆదేశించారు. వీరి వెంట ఎమ్మార్సీలు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు ఉన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలిస్తున్న ఎంఈఓ లాజర్

ఎన్‌ఆర్‌ఐ యువకుని పాడె మోస్తున్న ఎంఎల్ఎ నరేంద్రవర్మ

గోపికృష్ణ పాడె మోసిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి - కర్లపాలెం

అమెరికాలో హత్యకు గురైన మండలం యాజలి గ్రామానికి చెందిన గోపికృష్ణ పాడెను ఎంఎల్ఎ వేగేశన నరేంద్రవర్మ మోశారు. గోపికృష్ణ ఉన్నత చదువులు చదివి కన్న తల్లిదండ్రులను, కట్టుకున్న భార్యను ఎంతో గౌరవంగా చూసుకోవాలనే ఆలోచనతో దేశం విడిచి అమెరికా వెళ్లి ఉద్యోగం చేసుకునే క్రమంలో హత్యకు గురి కావడం తనను తీవ్ర బాధకు గురిచేసిందని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ అన్నారు. అమెరికాలో రెండు రోజుల క్రితం హత్యకు గురైన గోపీకృష్ణ మృతదేహం అమెరికా నుండి శుక్రవారం తెల్లవారు జామున స్వగ్రామానికి చేరుకుంది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే నరేంద్ర వర్మ అతని నివాసానికి చేరుకున్నారు. మృత దేహానికి ఘన నివాళి అర్పించారు. శవ యాత్రలో పాల్గొని గోపీకృష్ణ పాడే మోశారు. కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని చెప్పారు. గోపీకృష్ణ లేని లోటును తీర్చలేమని కుటుంబానికి అండగా తెలుగుదేశం ఉంటుందని భరోసా కల్పించారు. చిన్న వయసులోనే గోపీకృష్ణ మృతి చెందడం ఆ కుటుంబానికి తీరని లోటును మిగిల్చిందని అన్నారు. అనేక దేశాల్లో తెలుగువారైనా యువతీ, యువకులు చదువుకుంటూ ఎందరో ఉద్యోగాలు చేసుకుంటూ జీవిస్తున్నారని వారందరూ కూడా ఎంతో జాగ్రత్తగా ఉంటూ ప్రశాంతమైన వాతావరణంలో జీవించాలని కోరుతున్నామని అన్నారు. ఏదైనా చిన్నపాటి సమస్య ఉన్న విదేశాల్లో ఉన్న సంబంధిత శాఖల అధికారులకు సమస్యను వివరించి పరిష్కరించుకోవాలని సూచించారు. గోపీకృష్ణ అంతియ యాత్రలో టిడిపి, బీజేపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

నేడు వేలంపాట

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలోని సింగరకొండపై వెంచేసిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో నేటి సాయంత్రం 4గంటలకు కొబ్బరి చిప్పలు పోగు చేసుకునే హక్కు, పూజా ద్రవ్యాలు అమ్ముకునే హక్కు, ఫోటోలు తీసుకునే హక్కు ఒక సంవత్సరంనకు అనగా 2024 జులై నుండి 2025 జూన్ వరకు బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. వేలంలో పాల్గొన్న దల్చిన వ్యక్తులు రూ.10వేల ముందుగా ధరావత్తు చెల్లించి వేలంలో పాల్గొనాలని కోరారు. నిబంధనలు వర్తిస్తాయని తెలిపారు.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి - కర్లపాలెం

మండల కేంద్రంలోని ఎంవి రాజుపాలెం ఉర్దూ పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం అందించే నోటు పుస్తకాలు, దుస్తులు, బూట్లను ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువుకొని సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. ముందుగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మకు ఎంఈఓ విజయశ్రీ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. శాలువ, పూలమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈఓ విజయ శ్రీ, ఉపాధ్యాయులు, ఉప సర్పంచ్ పఠాన్, మాజీ ఎంపీటీసీ బాజి, టిడిపి కూటమి నాయకులు పాల్గొన్నారు.

మైనర్లకు అవగాహన కల్పిస్తున్న ప్రసన్నకుమారి

పిల్లలకు వాహనాలు ఇవ్వొద్దు

ప్రజాశక్తి - బాపట్ల

ఒకే వాహనంపై పరిమితికి మించి ముగ్గురు ప్రయాణించే మైనర్లకు అవగాహన కల్పించి, వారి నుండి అపరాధ రుసుం వసూలు చేసినట్లు మోటార్ వాహన తనిఖీ అధికారి ప్రసన్న కుమారి తెలిపారు. బాపట్ల, కర్లపాలెం మార్గమధ్యంలో నందిరాజుతోట వద్ద శుక్రవారం ఆమె వాహన తనిఖీలు నిర్వహించారు. మోటారు వాహనాల తనిఖీల్లో భాగంగా 18ఏళ్లలోపు మైనర్లకు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. వాహనం నడిపేటప్పుడు సెల్ ఫోన్ మాట్లాడుతూ ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దని అన్నారు. వాహనాల తనిఖీల్లో భాగంగా సరైన ధ్రువీకరణ పత్రాలు లేని వాహన యజమానుల నుండి అపరాధ రుసుం వసూలు చేశారు. వాహన చోదకులకు ప్రమాదల నివారణకు తీసుకోవలసిన ట్రాఫిక్ నిబంధనలు, వాహన చట్టాలపై అవగాహన కల్పించారు. డ్రైవింగ్ లైసెన్సు, వాహనాలకు సంబంధించిన సరైన పత్రాలను పోలీసులు, మోటార్ వాహనం తనిఖీ అధికారులు తనిఖీ చేసే సమయంలో అడిగితే చూపించాలని అన్నారు. కార్యక్రమంలో సహాయ మోటారు తనిఖీ అధికారి కిషోర్ బాబు, రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

వరి విత్తనాలు పంపిణీ చేసిన మధుసూదన ప్రసాద్

రైతులకు విత్తనాలు పంపిణీ

ప్రజాశక్తి - కొల్లూరు

స్థానిక రైతు భరోసా కేంద్రంలో 100 బస్తాల సబ్సిడీ వరి విత్తనాలను రైతులకు తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కనగాల మధుసూధన ప్రసాద్ శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని యాజమాన్యాలపై..

చర్యలు తీసుకోవాలి: సిఐటియు

ప్రజాశక్తి-చీమకుర్తి

గ్రానైట్ గనులలో నిబంధనలు పాటించని క్వారీ యాజమాన్యాలపై అధికారులు చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక పంగులూరి కృష్ణయ్య భవనంలో జరిగిన సిఐటియు మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. బి ఓబులేసు అధ్యక్షత వహించారు. కాలం సుబ్బారావు మాట్లాడుతూ జయ మినరల్ క్వారీలో బ్లాష్టింగ్ సమయంలో ఆనంద్‌బాబుకు ప్రమాదం జరిగి చేయి తీసేశారన్నారు. వారి కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు. ప్రమాదాలు జరిగినపుడు మైనింగ్ అధికారులు తూతూ మంత్రంగా హడావుడి పర్యటనలు చేస్తున్నారన్నారు. సేఫ్టీవీక్స్ పేరుతో సమావేశాలు తప్ప, ప్రమాదాలు నివారించడంలో గ్రానైట్ యజమానులు, మైనింగ్ అధికారులు విఫలమయ్యారన్నారు. ప్రభుత్వం ప్రమాదాలు నివారణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని మోడి ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలు ఆపి కార్మికులకు, రైతులకు ఉపయోగపడే విధానాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. మోడి నాయకత్వంలో ఎన్‌డిఏ ప్రభుత్వం ఏర్పడిందని, గత రెండు ఎన్నికలకు భిన్నంగా ఈసారి బిజెపి స్వతహాగా మెజార్టీ సాధించలేకపోయిందని అన్నారు. ఇది బిజెపికి నైతిక ఓటమని అన్నారు. ఈ కేంద్ర ప్రభుత్వం రైతు, కార్మిక ఉద్యమాలను అణిచివేసిందన్నారు. రాజ్యాంగ వ్యవస్థను ధ్వంసం చేసిందన్నారు. దేశంపై నియంతృత్వాన్ని రుద్ది, మతోన్మాదాన్ని రెచ్చగొట్టి గెలవాలన్న బిజెపి ఆశలు విఫలమయ్యాయన్నారు. నూతన ప్రభుత్వం నిరంకుశ పోకడలకు పోకుండా, కార్మిక సమస్యలపై కార్మిక సంఘాలతో చర్చించి పరిష్కారం చేయాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు, నాయకులు పి వెంకటరావు, ఆర్ ఆంజనేయరెడ్డి, పి ఏడుకొండలు, పి పద్మ, అప్పలనాయుడు, కనకరాజు, కోటేశ్వరరావు, ఎన్ శివ, పిచ్చయ్య, డి సురేష్, వివిధ రంగాల నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు

అంగన్‌వాడీల సమస్యలు ప్రభుత్వం దృష్టికి: మంత్రి

ప్రజాశక్తి-మర్రిపూడి

మండలంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, వారి సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పరిష్కరిస్తానని రాష్ట్ర మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. మంత్రిగా తొలిసారి మండల కేంద్రం మర్రిపూడికి వచ్చిన సందర్భంగా ఆయనను మండల అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు కలిసి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సత్కరించారు. తాము సమ్మె కాలంలో తమ వద్దకు వచ్చి మా సమస్యలపై స్పందించిన విషయాన్ని వారు గుర్తుచేస్తూ కొన్ని గ్రామాలలో అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు లేవని, మరికొన్ని చోట్ల మరమ్మతులకు నోచుకోక ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. ఈ సందర్భంగా తమ సమస్యలపై అంగన్‌వాడీలు మంత్రికి వినతిపత్రం అందజేశారు. మంత్రి స్వామి స్పందిస్తూ నూతన భవనాల విషయంలో ప్రభుత్వంతో మాట్లాడి త్వరలోనే ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.

మంత్రి వీరాంజనేయస్వామిని సత్కరిస్తున్న అంగన్‌వాడీలు

యశోద హాస్పిటల్‌లో అరుదైన ఆపరేషన్

నుజ్జు నుజ్జయిన కాలును తీసివేయకుండా కాపాడిన వైద్యులు

ప్రజాశక్తి-ఒంగోలు

మేజర్ యాక్సిడెంట్‌లో కాలు పూర్తిగా నుజ్జునుజ్జయి తీసి వేయాల్సిన ఆ కాలును నాలుగు మేజర్ సర్జరీలు నిర్వహించి కాలు పోకుండా తమ వైద్య ప్రతిభను చూపినట్లు హైదరాబాద్ సోమాజీగూడ యశోద హాస్పిటల్ ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ శశికాంత్ మద్దు తెలిపారు. శుక్రవారం ఒంగోలులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇలాంటి అరుదైన కేసులను ఛాలెంజ్‌గా తీసుకొని తాము చేసిన ప్రయత్నానికి ఈరోజు ఆ వ్యక్తి నడవటం తమ విజయానికి గర్వంగా ఉందని తెలిపారు. ఒంగోలుకు చెందిన కొంగలేటి వెస్లీ అనే వ్యక్తి దొనకొండ దగ్గర యాక్సిడెంట్‌కు గురయ్యారు. కాలు నుజ్జు నుజ్జయింది. ఆ వ్యక్తి గుంటూరులోని ఒక ప్రముఖ వైద్యశాలకు వెళ్లడంతో కాలు తీసివేయాలని చెప్పినట్లుగా తెలిసింది. అతనికి కాలు తీసివేయడానికి ఇష్టపడక ఆధునిక వైద్యం కోసం హైదరాబాదులోని యశోద ఆసుపత్రి సొమాజిగూడ బ్రాంచికి చేరుకొని సంప్రదించారు. అది కరోనా సమయం అవడం వలన వైద్యం అందుతుందో లేదో అని భయపడుతూ యశోద ఆసుపత్రికి చేరుకున్నారు. అయితే ఆ రాత్రిపూట ఆ వ్యక్తిని పరిశీలించిన వైద్యులు డాక్టర్ శశికాంత్ మద్దు, డాక్టర్ సునీల్ దాచేపల్లి, ఇద్దరూ ఆ వ్యక్తికి మైక్రో సర్జరీ చేసి ఆధునిక వైద్య పరికరాలతో కాలు తీసేయకుండా కాపాడారు. ప్రస్తుతం ఆ వ్యక్తి పూర్తిగా కోలుకొని ఇంటికి తిరిగి వచ్చారు. నుజ్జునుజ్జయిన కాలును తీసివేయకుండా ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ శశికాంత్ మద్దు, మరియు ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ సునీల్ దాచేపల్లి స్వయంగా ఆ కాలుకు సంబంధించి మొత్తం నాలుగు సర్జరీలు నిర్వహించి విజయవంతంగా అతనికి కాలు పోకుండా అందరిలాగా నడిచే విధంగా కృషి చేశారు. యశోద హాస్పిటల్ వైద్యులు ఆధునిక వైద్య పరికరాలతో అత్యాధునిక వైద్యం అందించి మరింత మందికి భరోసాగా నిలిచారని వారన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ శశికాంత్ మద్దు

టిడిపి రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన నాయకులు

ప్రజాశక్తి-పొదిలి

టిడిపి రాష్ట్ర అధ్యక్షులుగా శుక్రవారం బాధ్యతలు చేపడుతున్న గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి స్థానిక సీనియర్ టిడిపి నాయకులు, రాష్ట్ర టిడిపి కార్యదర్శి గునుపూడి భాస్కర్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ సందర్భంగా రాష్ట్ర టిడిపి అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన పల్లా శ్రీనివాసరావును కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సభావేదిక వద్ద ఉన్న రాష్ట్ర హోం శాఖామాత్యులు వంగలపూడి అనితను భాస్కర్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు ఎస్‌కె జిలాని, సామి రాజా తదితరులు ఉన్నారు.

టిడిపి రాష్ట్ర అధ్యక్షుడిని అభినందిస్తున్న గునుపూడి భాస్కర్

విద్యా కిట్లు పంపిణీ

ప్రజాశక్తి-శింగరాయకొండ: శింగరాయకొండ మండలం కలికివాయి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు స్టూడెంట్ కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ మందలపు గాంధీ చౌదరి హాజరయి విద్యార్థులకు స్టూడెంట్ కిట్లను అందజేశారు. పాఠశాలలో ఒకటో తరగతి నుంచి ఎనిమిదో తరగతి వరకు ఉండడంతో గదులు చాలటం లేదని తెలపడంతో మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి దృష్టికి తీసుకువెళ్లి పాఠశాల గదుల సమస్య పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. 90 మంది విద్యార్థులకు స్టూడెంట్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి చిడిపూడి వెంకటరత్నం, ప్రధానోపాధ్యాయులు నిడమానూరి సురేంద్ర కుమార్, ఉపాధ్యాయులు పి కోటేశ్వరరావు, ఏ వెంకటస్వామి, కే పద్మ, విజయ కుమారి, నాగరత్నం, పి వలి, రిటైర్ ఉపాధ్యాయులు బివి సుబ్బారెడ్డి, లంకపోతు సీతారామయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కలెక్టర్ ప్రశంసలు పొందిన పేస్ విద్యార్థులు

ప్రజాశక్తి-టంగుటూరు

సార్వత్రిక ఎన్నికలు-2024 సందర్భంగా ఓటరు అవగాహనా కార్యక్రమాలను ప్రకాశం కలెక్టర్ దినేష్ కుమార్, స్వీప్ విభాగం వారు వివిధ రకాల కార్యక్రమాలను నిర్వహించారు. ఇందులో భాగంగా ఓటరు అవగాహనా అంశంగా రీల్స్ పోటీ నిర్వహించారు. ఈ రీల్స్‌లో ఓటుకు నోటు అనే అంశంపై పేస్ కళాశాల విద్యార్థులు స్కిట్ రూపొందించారు. ఓటుకు నగదు తీసుకోకుండా భవిష్యత్ తరాల అభివృద్ధిని అడ్డుకోవద్దని సందేశం ఇచ్చారు. దీనికి గాను ప్రకాశం జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ పేస్ కళాశాల విద్యార్థులకు తృతీయ బహుమతిగా రూ.2 వేల నగదును బహుమతి, ప్రశంసా పత్రాలను అందించారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్, ప్రిన్సిపల్ డాక్టర్ జివికె మూర్తి, డాక్టర్ వీరాంజనేయులు పలు విభాగాధిపతులు, అధ్యాపక సిబ్బంది అభినందనలు తెలిపారు.

కలెక్టర్ దినేష్ కుమార్ నుంచి ప్రశంసా పత్రం అందుకున్న పేస్ విద్యార్థి

అంబేద్కర్ విదేశీ విద్యగా నామకరణం పట్ల హర్షం

ప్రజాశక్తి-సంతనూతలపాడు: ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు విదేశీ విద్యను అభ్యసించుటకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అంబేద్కర్ విదేశీ విద్యను తిగిరి నామకరణం చేసినందుకు గాను మండల ఎస్సీ సెల్ నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. స్థానిక టిడిపి కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి తాటితోటి నరసింహారావు, ఎస్సీ సెల్ నాయకులు కోతి కోటేశ్వరరావు మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు, స్థానిక ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్‌లకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నాయకులు, కూకట్ల రాములు, అట్లూరి అశోక్, మార్పుడి అంజయ్య ఇస్తర్ల శ్రీనివాసరావు, పెరికల మోహన్‌రావు, సాదు కొండలరావు, పాలపర్తి శ్రీనివాసరావు, ఇస్తర్ల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్స్ యూనియన్‌కు ఆర్థిక సాయం అందిస్తున్న జనసేన నాయకులు వరికూటి నాగరాజు

ఆశావర్కర్స్ యూనియన్‌కు 'వరికూటి' సాయం

ప్రజాశక్తి-పొదిలి

జూన్ 30, జూలై 1 తేదీల్లో పొదిలిలో జరుగనున్న ఆశా వర్కర్స్ శిక్షణ తరగతులకు స్థానిక జనసేన నాయకులు, సీనియర్ న్యాయవాది వరికూటి నాగరాజు రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు. ఆంధ్రప్రదేశ్ ఆశా వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు రాఘవమ్మ, కార్యదర్శి కల్పన, నాయకురాలు పద్మ విజ్ఞప్తి మేరకు జనసేన నాయకులు వరికూటి నాగరాజు రూ.10 వేల ఆర్థిక సాయం చెక్కును అందించారు. శుక్రవారం ఆయన తన కార్యాలయంలో ఈ సాయం అందజేశారు. తనకు చేతనైన సాయం చేయడానికి ఎప్పుడూ ముందుంటానని తెలిపారు.

చీమకుర్తి సిఐ దుర్గాప్రసాద్ సస్పెన్షన్

ప్రజాశక్తి-చీమకుర్తి

చీమకుర్తి సీఐ దుర్గాప్రసాద్‌ను సస్పెండ్ చేస్తూ ఐజి ఉత్తర్వులు జారీ చేసినట్లు ఒంగోలు డిఎస్‌పి కిషోర్ కుమార్ తెలిపారు. విధులలో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు సస్పెండ్ చేసినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ఇళ్ల వద్దకే పింఛన్లు

ప్రజాశక్తి-కొండపి

గ్రామాలలో ఉండే పింఛన్‌దారులకు పింఛన్‌ను వారి ఇంటివద్దకే సచివాలయం సిబ్బంది, అధికారులు వచ్చి పంపిణీ చేస్తారని ఎంపిడిఒ నాగమణి తెలిపారు. శుక్రవారం నాడు ఎంపిడివో కార్యాలయంలో సచివాలయం సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ ఒక్కరోజు లో 100 శాతం పింఛను పంపిణీ చేసే విధంగా అధికారులు, సచివాలయం సిబ్బంది పనిచేయాలని తెలిపారు. ఒకటో తేదీ నాడు పంచే ఎన్టీఆర్ పింఛన్ కార్యక్రమాన్ని పింఛన్‌దారులు అందరూ అందుబాటులో ఉండి సచివాలయం సిబ్బందికి, అధికార్లకు సహకరించాలని కోరారు. ఒకటో తారీఖున ఉదయం 6 గంటలకు నుంచి పింఛన్లు ఇస్తారని తెలిపారు.

మంత్రి స్వామికి అభినందనలు తెలిపిన పొదిలి మండల టిడిపి నాయకులు

మంత్రి స్వామికి శుభాకాంక్షలు

ప్రజాశక్తి-పొదిలి

కొండపి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గెలిచి, రాష్ట్ర సాంఘిక సంక్షేమం, వికలాంగులు, వృద్ధుల సంక్షేమం, సచివాలయం - వాలంటీర్ వ్యవహారాల శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తొలిసారిగా మండల కేంద్రమైన మర్రిపూడికి వచ్చిన సందర్భంగా పొదిలి మండల టిడిపి నాయకులు ఆయనను కలిసి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పూలమాలలు శాలవాలతో మంత్రి స్వామిని నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు, మాజీ జడ్పిటిసి సభ్యులు కాటూరి వెంకట నారాయణబాబు (పెద్దబాబు), విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామంతపూడి నాగేశ్వరరావు, జిల్లా టిడిపి కార్యదర్శి యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు కల్లూరు సోమయ్య, యువ నాయకులు తలమల్ల వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ డాక్టర్ వి మోహనరావు

కెఆర్‌కె కాలేజి విద్యార్థులకు ర్యాంకులు

ప్రజాశక్తి - అద్దంకి

కెఆర్‌కె ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారని ప్రిన్సిపాల్ డాక్టర్ వి మోహనరావు ఒక ప్రకటనలో తెలిపారు. 2024 - 25 విద్యా సంవత్సరానికి ఎపిపిజిసిఈటి ప్రవేశ పరీక్షలకు ఆంధ్రా యూనివర్సిటీ నిర్వహించిన పరీక్షల్లో కెఆర్‌కె డిగ్రీ కళాశాల విద్యార్థులు ర్యాంకుల పంట పండించారని తెలిపారు. బిఎ విద్యార్థి బి అక్షయ బాబుకు హిస్టరీలో 2వ ర్యాంక్, బిఈడి నందు 52వ ర్యాంక్, బిఎస్‌సి విద్యార్థులు షేక్ ఇస్మాయిల్‌కు జువాలజీలో 22వ ర్యాంక్, పొన్నూరి వీరాంజనేయులుకు 174వ ర్యాంక్, కొమర దుర్గాప్రసాద్‌కు జువాలజీలో 218వ ర్యాంక్, బిఎస్సి విద్యార్థి పి దిలీప్‌కు ఇంగ్లీష్‌లో302వ ర్యాంకు వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించారు.

బడికి పోతా కార్యక్రమంలో ఉపాధ్యాయులు

పిల్లల్ని బడిలో చేర్పించాలి

ప్రజాశక్తి - అద్దంకి

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన "నేను బడికి పోతా" కార్యక్రమంలో భాగంగా మండలంలోని తిమ్మాయపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (హెచ్) పరిధిలో ఐదేళ్లు నిండిన పిల్లలు, బడి బయట ఉన్న పిల్లలను పాఠశాల పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్త పాఠశాల హెచ్‌ఎం సహకారతంలో గుర్తించి వారిని పాఠశాల్లో చేర్పించినట్లు తెలిపారు. తదుపరి పాఠశాలనందు మధ్యాహ్న భోజనంను పరిశీలించారు. బడి ఈడు కలిగిన పిల్లలను బడిలో చేర్చేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం టి పురుషోత్తమ్మ, సిఆర్‌పి ఎం రమేష్, అంగన్‌వాడీ కార్యకర్త జె సుమలత, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కౌన్సిల్‌లో 65అంశాలకు ఆమోదం

ప్రజాశక్తి అద్దంకి

పురపాలక సంఘం సాధారణ సమావేశం కౌన్సిల్ హాలులో చైర్‌పర్సన్ లక్కీబోయిన ఎస్తేరమ్మ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. సమావేశంలో 2024 - 25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను, అజెండాలోని 65 అంశాలను ప్రవేశపెట్టారు. ఈ సాధారణ సమావేశంలో గతంలో వైసిపి 13 మంది సభ్యులు ఉండగా టిడిపికి ఏడుగురు సభ్యులు ఉన్నారు. గతంలో వైసిపికి చెందిన చైర్మన్ కొనసాగుతున్నారు. ఈ సమావేశంలో అందరూ కౌన్సిలర్లు హాజరుకాక కేవలం 65 అంశాలను ఐదు నుంచి ఆరు నిమిషాల్లో సమావేశం ముగించారు. గతంలో టిడిపి, వైసిపి కౌన్సిలర్ల మధ్య వాదనలు సాగేవి. రాజకీయ అంశాలపై ఎప్పుడూ వాడి వేడిగా జరుగుతుందన్న సమావేశం టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో వైసిపి కౌన్సిలర్లు ఎవరికి వారే మౌనవ్రతంలో ఉన్నారు. దీంతో ఎలాంటి చర్చ లేకుండా సమావేశం ముగించారు. మారిన రాజకీయ పరిస్థితుల్లో కౌన్సిల్ జరిగిన తీరు పట్టణంలో రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. కార్యక్రమంలో పురపాలక సంఘం వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ చక్రబంధంలో అద్దంకి

- అంబులెన్స్‌కూ దారివ్వని వాహనదారులు
- ఇరుకైన రోడ్లలో అడ్డదిడ్డంగా నిలిపిన వాహనాలు
- ట్రాఫిక్ నియంత్రణకు బైపాస్ నిర్మాణం కోరుతున్న ప్రజలు

ప్రజాశక్తి - అద్దంకి

పట్టణంలో అభివృద్ధిపై అధికారులు నిర్లక్ష్యపు నీడలో కునుకు తీస్తున్నారు. పట్టణ అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా అధికారులు వ్యవహరిస్తున్నారని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. పట్టణంలో నాన్ ఎక్స్‌ప్రెస్ వే పై వాహనాల రాకపోకలు పెరిగాయి. ప్రతిరోజు ప్రతి గంటకు పట్టణంలోని భవాని సెంటర్లో ట్రాఫిక్ తీవ్ర అంతరాయం కలిగిస్తుంది. నాలుగేళ్ల క్రితం నాన్ ఎక్స్‌ప్రెస్ వేకు ఇరువైపుల పురపాలక సంఘం రూ.లక్షలు వెచ్చించి ఫుట్ పాత్, డ్రైనేజీ కాలువలు నిర్మించారు. అయినప్పటికీ ఫుట్ ఫాత్‌లను దుకాణదారులు, తోపుడు బండ్ల వ్యాపారులు ఆవాసంగా మార్చుకున్నారు. దీంతో కాలినడకన వెళ్లే వాళ్లకు ట్రాఫిక్ సమయంలో ఇబ్బంది తప్పడంలేదు.

రోడ్ల ఆక్రమణతో మరింత అవస్థలు

వాహనాల రద్దీ సమయంలో కాలినడకన కూడా వెళ్లే పరిస్థితి లేదు. తోపుడు బండ్లు రోడ్డుపైనే పెట్టి వ్యాపారాలు చేస్తున్నారు. దుకాణ దారులు ఫుట్‌పాత్‌లను ఆక్రయించేస్తున్నారు. దీంతో మరింత ట్రాఫిక్ కష్టాలు ఏర్పడుతున్నాయి.

ఇరుకు రోడ్డులో అంబులెన్స్‌కూ దారివ్వని వాహనదారులు

బైపాస్ రోడ్డు ఏర్పాటు చేయాలి

పట్టణానికి బైపాస్ రోడ్డు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య తెలిపారు. 12ఏళ్ల కిందటే అప్పటి జెసిగా ఉన్న లక్ష్మీనరసింహం పట్టణానికి పడమర వైపు నల్ల వాగు దగ్గర నుండి భవనాసి కాలవ కట్ట మీదగా బైపాస్ ఏర్పాటు చేయటానికి భూమి పరిశీలించారని గుర్తు చేశారు. పట్టణంలో పెరిగిన ట్రాఫిక్ మళ్లించేందుకు అధికారులు, ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

ఎస్బిఐ కాలనీలో దుకాణాల ఎదుటే ద్విచక్ర వాహనాలు ఉంచడంతో పాదచారులు నడవడానికి కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శుక్రవారం సాయంత్రం ఎస్బిఐ కాలనీలో 108 వాహనం కాలనీ నుండి ప్రధాన రోడ్డులోకి రావడానికి దాదాపు 15నిమిషాల సమయం పట్టింది. 108వాహనంలో అనారోగ్యంతో రోగి బాధపడుతున్నప్పటికీ దుకాణాల ఎదుటి ఉన్న ద్విచక్ర వాహనాలను ఎవరికి వారే తొలగించకుండా చూస్తూ ఉన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగి ఏ పరిస్థితిలో వున్నారునే కనీస జ్ఞానం లేకుండా ద్విచక్ర వాహనాలను రోడ్డుకు అడ్డంగా నిలపడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్నప్పుడే కదా 108వాహనం రోగిని వైద్యశాలకు తరలించేది. ఇలాంటి సమయంలో కూడా దారి ఇచ్చేందుకు రోడ్డుపై అడ్డదిడ్డంగా నిలిపిన ద్విచక్ర వాహన దారులు స్పందించకపోవడం బాధ్యతా రాహిత్యంతోపాటు పట్టణంలో ట్రాఫిక్ ఇబ్బందులకు అద్దం పడుతుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఇరుకు రోడ్డులో అడ్డదిడ్డంగా నిలిపే ద్విచక్ర వాహనాల యజమానులపై పోలీసులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

రాంనగర్ వద్ద తీవ్ర ట్రాఫిక్

పట్టణంలోని రాంనగర్ వద్ద నాలుగు రోడ్ల కూడలి ఉండడంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుంది. దీనికి తోడు ఈ ప్రాంతంలో టీ దుకాణాలు ఉండటంతో రోడ్డు మార్జిన్లో కూడా ద్విచక్ర వాహనాలు అడ్డుగా నిలిపేస్తున్నారు. దీంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

అంతర్జాతీయ పోటీలకు ఖాజావలి ఎంపిక

ప్రజాశక్తి వేటపాలెం

సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కాలేజీ ఎంబిఎ విద్యార్థి సయ్యద్ ఖాజావలి అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ ఎస్ లక్ష్మణరావు శుక్రవారం తెలిపారు. ఖాజావలి ఎంబిఎ మొదటి సంవత్సరం చదువుతున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె జగదీష్ బాబు తెలిపారు. భారతదేశం నుండి ఈ పోటీలకు ముగ్గురిని ఎంపికచేయగా వారిలో తమ కళాశాల విద్యార్థి ఎంపిక కావటం కళాశాలకు గర్వకారణమని తెలిపారు. ఇటీవల

అంతర్జాతీయ పవర్‌లిఫ్టింగ్‌కు ఎంపికైన ఖాజావలికి సత్కారం

పంజాబ్ రాష్ట్రంలోని పటియాలలో జరిగిన జాతీయ జూనియర్ పవర్ లిఫ్టింగ్ చాంపియన్ షిప్ పోటీల్లో వివిధ విభాగాల్లో రెండు బంగారు, రెండు వెండి మెడల్స్ సాధించి ఆగస్ట్ 21న యూరప్ ఖండంలోని మల్టా దేశంలో జరుగనున్న అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీలకు అర్హత సాధించడం ఆనందంగా ఉందని అన్నారు. అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో సయ్యద్ ఖాజావలి గెలుపొందాలని ఎంబిఎ విభాగాధిపతి ఆర్ ఇమ్మానియేల్, సి సుబ్బారావు, (డైరక్టర్, అక్రిడిటేషన్స్) వివిధ విభాగాధిపతులు, వ్యాయామ ఉపాధ్యాయులు అన్నం శ్రీనివాసరావు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది ఆకాంక్షించారు.

మలేరియా పట్ల అప్రమత్తంగా ఉండండి

ప్రజాశక్తి - పంగులూరు

మలేరియా పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మలేరియాను పారద్రోలేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని పంగులూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్ షేక్ మదర్ షా అన్నారు. మలేరియా వ్యతిరేక మాస్కోత్సవం సందర్భంగా మండలంలోని బూదవాడ గ్రామంలో శుక్రవారం ర్యాలీ, అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మదర్ షా మాట్లాడుతూ మలేరియా మాసోత్సవం జూన్ 1 నుండి 30 వరకు జరుగుతుందని తెలిపారు. ప్రజలకు మలేరియా వ్యాధిపట్ల అవగాహన కలిగించేందుకు ఆరోగ్య సిబ్బంది అనేక కార్యక్రమాలు నిర్వహిస్తారని చెప్పారు. ప్రజలు మలేరియా పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ఇళ్లల్లో నీరు నిలువ లేకుండా చూసుకోవాలని చెప్పారు. నీరు నిల్వ ఉన్న కారణంగా దోమలు చేరి మలేరియా, చికెన్ గున్యా, బోదకాలు వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందని చెప్పారు. వారానికి ఒకసారి నీటి తొట్లను బ్లీచింగ్‌తో కడిగి ఎండ పెట్టాలని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. దోమతెరలు వాడాలని చెప్పారు. దోమల చక్రాలు వాడాలని, దోమల పుట్టకుండా, కుట్టకుండా చూసుకోవాలని చెప్పారు. వేపాకు పొగ వల్ల ఇళ్లలో ఉండే దోమలు పారిపోతాయని చెప్పారు. ఎవరికైనా చలి, వణుకు, నీరసం, జ్వరం ఉంటే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా మలేరియా చికిత్స చేయించుకోవచ్చని చెప్పారు. మలేరియా వల్ల మనదేశంలో తెలియకుండా ఎంతో మంది చనిపోతున్నారని అన్నారు. కొబ్బరి బోండాలు, డబ్బాలు, రోలు, తొట్లు, కూలర్లు, ఫ్రిజ్లు వాడి పడేసిన డబ్బాలు, కుండీల్లో నీరు నిలువ లేకుండా చూసుకోవాలని చెప్పారు. కాచి చల్లార్చిన నీటిని తాగాలని చెప్పారు. ఇంటి కిటికీలకు దోమలు రాకుండా మెష్ బిగించుకోవాలని సూచించారు. వ్యక్తిగత పరిశుద్ధ పాటించాలని అన్నారు. వర్షాకాలం రోగాల సీజన్ కాబట్టి రోగాలు వచ్చిన తర్వాత బాధపడే బదులు, రాకుండా ముందుగానే జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. మలేరియాల్ నిర్మూలన మనందరి బాధ్యతని జెడ్‌పి ఉన్నత పాఠశాల హెచ్‌ఎం బంగారు కొండ అన్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని ఆయన తెలిపారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో సిహెచ్‌ఓ స్వప్నలత, ఆశా కార్యకర్తలు, స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

బూదవాడలో మలేరియా నివారణ మాసోత్సవం దృశ్యం

మత్స్యకార సంఘాల ఏర్పాటుపై అవగాహన

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలోని చక్రాయపాలెంలోని మత్స్య శాఖ క్షేత్రంలో జాతీయ సహకార అభివృద్ధి సంస్థ ఎఎఫ్‌సిఓఎఫ్, మత్స్య శాఖ ఆధ్వర్యంలో మత్స్యకార సంఘాల ఏర్పాటుపై అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. సదస్సులో మత్స్య శాఖ సహాయ సంచాలకులు బి కృష్ణ కిషోర్ మాట్లాడుతూ మత్స్య శాఖ ద్వారా సంఘాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. చెరువులు అభివృద్ధి చేసి చేపల ఉత్పత్తి పెంపకం చేసి సంఘాలకు ఆదాయ వనరులు సమకూర్చడమే ప్రభుత్వ లక్ష్యంగా మత్స్య శాఖ పనిచేస్తుందని అన్నారు. చక్రాయపాలెం సహాయ సంచాలకులు జె రవీంద్ర మాట్లాడుతూ రైతు ఉత్పత్తి దారులు సమైఖ్యంగా ఏర్పాటు చేసుకోవడం వల్ల ఎంతో ఉపయోగం ఉంటుందని అన్నారు. ఒక్కొక్క సంఘం నిర్వహణకు రూ.5లక్షలతో పాటు ఈక్విటీ గ్రాంట్ కింద రూ.10లక్షల వరకు ఇవ్వనున్నట్లు తెలిపారు. వీటి ద్వారా సంఘాన్ని బలోపేతం చేసుకుని వ్యాపార కార్యకలాపాలు చేసుకోవాడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. సంఘాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. సదస్సులో శ్రీ ఆంజనేయ, పత్తేపురం, కొండాయపాలెం మత్స్య సహకార సంఘాల సభ్యులు, మత్స్య సహాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మత్స్య శాఖ ఎడి బి కృష్ణ కిషోర్

30న సృజన సాహిత్య సమావేశం

ప్రజాశక్తి అద్దంకి

సృజన సాహిత్య సమావేశం ఈ ఆదివారం సాయంత్రం పట్టణంలోని శ్రీ కాళికా సమేతా కమటేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతుందని సృజన బాధ్యులు తెలిపారు. షేక్ మహమ్మద్ రఫీ అధ్యక్షతన లక్కరాజు శ్రీనివాసరావు జ్యోతి ప్రజల్వలన చేస్తారని తెలిపారు. యు దేవపాలన, చందలూరి నారాయణరావు, అన్నమనేని వెంకట్రావు మాట్లాడతారని తెలిపారు. అనంతరం సృజన కవుల స్పందన జరుగుతుందని తెలిపారు.

ప్రజాశక్తి
7
శనివారం 29 జూన్ 2024

మొరాయించిన రైల్వే గేటు

గంటకుపైగా నిలిచి పోయిన వాహనాలు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

భట్టిప్రోలు – వెల్లటూరు రహదారిలోని రైల్వే గేటు శుక్రవారం సాయంత్రం మొరాయించింది. దీంతో సుమారు గంటకుపైగా వందల సంఖ్యల వాహనాలు నిలిచిపోయాయి. దీంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. సాయంత్రం 6 గంటలకు రేపల్లె నుండి తెనాలి వెళ్లే రైలు రావడానికి పది నిమిషాలు ముందు రైల్వే గేట్ మ్యాన్ గేట్‌ను క్రిందికి దించారు. అనంతరం రైలు బండి వెళ్లిపోయిన రెండు నిమిషాల తర్వాత గేటునుపైకి లేపేందుకు గేట్ మ్యాన్ ప్రయత్నించగా గేటు మొరాయించి పైకి లెగవలేదు. అప్పటికే ఇరువైపులా వాహనాలు గేటు దగ్గర భారీ సంఖ్యలో నిలిచిపోయాయి. గేట లేపేందుకు గేట్ మ్యాన్ ఎంత ప్రయత్నం చేసినా గంటసేపటికి కొరకు గేటు లెగవలేదు. దీంతో పలువురు గ్రామస్తులు సహకారంతో గేటును కొందరుపైకి లేపగా మరికొందరు బరువున్న ప్రక్కన క్రిందకు నొక్కి పట్టడంతో గేటుపైకి లేచింది. దీని కారణంగా రాకపోకలు నిలిచిపోవడంతో ఆర్టీసీ బస్సులు, ఆటోలలో ప్రయాణించే

గేటు మొరాయించి నిలిచిపోయిన ట్రాఫిక్

ప్రయాణికులు, ద్విచక్ర వాహనదారులు, వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసి విధులు ముగించుకుని ఇంటికి చేరేవారు అనేక మంది ఇబ్బందులకు గురయ్యారు. ఈ రైల్వే గేటు అనేక మార్లు మొరాయించి ప్రయాణికులకు ఇబ్బంది కలిగించినప్పటికీ రైల్వే అధికారులు, సిబ్బంది దానిని మరమ్మత్తులు చేయించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. తెనాలి నుండి రేపల్లె వరకు గత ఏడాది రైల్వేలైన్ అభివృద్ధిపర్చి విద్యుత్తు లైనుగా మార్పు చేశారు. దీని కారణంగా భట్టిప్రోలు నుండి తెనాలికి 15 నిమిషాల్లోనే ప్రయాణం సాగుతుందని ప్రయాణికులు భావిస్తున్నప్పటికీ దాని అనుగుణంగా గేటు మరమ్మత్తులు చేపట్టడంలో అధికారులు విఫలం చెందారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రైల్వే లైను ఆధునికరించిన రీతిలోనే గేటును కూడా పూర్తిస్థాయిలో ఆధునికరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తే ఇలాంటి ఘటనలు ఎదురొచ్చే పరిస్థితి ఉండదని పేర్కొంటున్నారు. ఇదిలా ఉండగా ఈపాటికే భట్టిప్రోలు – పెదపులివర్రు రహదారి మార్గంలోని రైల్వే గేటును గత మూడేళ్ల క్రితం రైల్వే అధికారులు మూసివేసి దానిని వెల్లటూరు రోడ్డులోగల రైల్వే గేటుకు అనుసంధానం చేశారు. దీంతో వెల్లటూరు, పెద్దపులివర్రు వెళ్లే ప్రయాణికులకు ఈ గేటే ప్రధాన మార్గమైంది. ఇలాంటి మొరాయింపు సమయంలో ఈ రెండు ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు తీవ్ర ఆటంకంగా మారింది. పెదపులివర్రు గేటును మూసివేసిన అధికారులు ఉన్న ఒక్క గేటును కూడా ఆధునికరణ చేపట్టి ఎలాంటి మొరాయింపులు లేకుండా చూడాలని ప్రయాణికులు, ప్రజలు కోరుచున్నారు.

మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్

ఆవులను విడిచిపెడితే కఠిన చర్యలు

ప్రజాశక్తి - బాపట్ల

పట్టణ రహదారులపై ఆవులను వదిలితే కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ ఆవుల యజమానులను హెచ్చరించారు. తన ఛాంబర్‌లో ఆయన విలేకరులతో శుక్రవారం మాట్లాడారు. శానిటరీ సిబ్బంది ద్వారా ఆవుల యజమానులకు నోటీసులు అందజేస్తామని అన్నారు. ఆవుల యజమానులు స్పందించకపోతే ఆవులను గోశాలకు తరలిస్తామని అన్నారు. ఆవులు పట్టణంలో రహదారులపై సంచరించడంతో ప్రమాదాల బారిన పడి పలువురు మృత్యువాత పడ్డారని అన్నారు. నడిరోడ్డుపై ఆవులు తిరుగుతూ వాహనాలకు అడ్డం పడుతూ ప్రమాదాలకు దారితీస్తున్న ఆవులను యజమానులు జాగ్రత్త చేసుకోవాలని అన్నారు.

రైతులకు స్వాగతం పలుకుతున్న నాయకులు

అమరావతి రైతులకు స్వాగతం

ప్రజాశక్తి - పర్చూరు

అమరావతిని అంతం చేయాలని వైసిపి ప్రభుత్వం చేసిన చెడు ఆలోచనను కనుమరుగైన సందర్భంగా అమరావతి రైతులకు నేనున్నాను అంటూ అమరావతి సృష్టికర్త ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతాపూర్వకంగా ఉద్దండ రాయిని పాలెం నుంచి అమరావతి రైతులు తిరుమలకు పాదయాత్రగా బయలుదేరి పర్చూరు చేరుకున్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం, జనసేన నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అమరావతి రైతులు పాదయాత్రకు సంఘీభావం తెలిపారు. ఈ పాదయాత్రకు అనిత, గుర్రం చంటి నాయకత్వం వహించారు. టిడిపి నాయకులు దండా శ్రీనివాసరావు, ధూళిపాల వెంకటస్వామి వీరికి వసతులు కల్పించి ఘన స్వాగతం పలికారు. అమరావతి రైతుల పాదయాత్ర నూతలపాడు, వంకాయలపాడు, దగ్గుపాడు మీదుగా రాత్రికి ఇంకొల్లు చేరింది. కార్యక్రమంలో దండా శ్రీనివాసరావు, ధూళిపాల వెంకటస్వామి, జనసేన నాయకులు కటారి సురేంద్ర, తేజ, రంగిశెట్టి ఆంజనేయులు, ఎస్‌కె గౌస్, ఎల్ లక్ష్మణ్ పాల్గొన్నారు.

కౌలురైతు గుర్తింపు కార్డులకు దరఖాస్తు చేసుకోండి

ప్రజాశక్తి - పంగులూరు

కౌలు రైతు గుర్తింపు కార్డుల కోసం మండలంలోని కౌలు రైతులంతా దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి సుబ్బారెడ్డి శుక్రవారం కోరారు. కౌలు భూములు సాగు చేసుకునే కౌలు రైతులు భూ యజమాని నుండి పొలాలను కౌలుకు తీసుకున్నట్లు గ్రామ రెవిన్యూ అధికారులకు, రైతు భరోసా కేంద్ర అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. దరఖాస్తు చేసుకునే కౌలు రైతులు సాగు చేస్తున్న భూమి పాస్ పుస్తకం జిరాక్స్, భూ యజమాని అనుమతి పత్రం, ఆధార్ జిరాక్స్‌లను తీసుకొని రావాలని చెప్పారు. కౌలు రైతు గుర్తింపు కార్డు తీసుకున్న కౌలు రైతులకు పెట్టుబడి సహాయం, ప్రకృతి వైపరీత్యాలకు పంట నష్టపోతే నష్టపరిహారం, పండించిన పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకునే అవకాశం ఉందని తెలిపారు. కౌలు రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డు ఇవ్వడం వలన భూ యజమానులకు ఎలాంటి సమస్య ఉండదని తెలిపారు. ఈ కౌలు రైతు గుర్తింపు కార్డు కేవలం 11 నెలల కాల పరిమితితో జారీ చేస్తామన్నారు. కౌలు రైతుకు వారు సాగు చేసిన పంట మీదే హక్కు ఉంటుందని, భూమి మీద ఎలాంటి హక్కు ఉండదని తెలిపారు.

విద్యార్థులకు బ్యాగులు, పుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

పాఠ్య పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి - మేదరమెట్ల

కొరిశపాడు గ్రామంలో జగ్జీవన్ రామ్ కాలనీలోని ఎంపీపీ పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు బ్యాగులు, టెక్స్ట్ బుక్స్‌ను సర్పంచ్ ఈపూరి విజయ్ కుమార్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బాగా చదువుకుని గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు తేవాలని కోరారు. పరిశుభ్రతతో ఉంటూ బాగా చదవాలని అన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మురళీకృష్ణ, విద్యార్థినీ, విద్యార్థుల తల్లి, దండ్రులు పాల్గొన్నారు.

అంటు వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - రేపల్లె

గ్రామీణ ప్రాంతాల్లో అంటు వ్యాదులు సోకకుండా ఆరోగ్య శాఖ సిబ్బంది చర్యలు తీసుకోవాలని మండల అభివృద్ధి అధికారి శ్రీనివాసులురెడ్డి సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతిసార వ్యాధి సోకకుండా గ్రామాల్లో ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిం చారు. జులై, ఆగష్టు నెలల్లో ఆరోగ్య సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లాలని ఆదేశించారు. 0 నుంచి 5 ఏళ్లలోపు చిన్నారులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, జింక్ మాత్రలు విధిగా అందజేయాలని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య పనులు ముమ్మరంగా చేపట్టాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. మండల పరిషత్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు శానిటేషన్‌పై అవగాహన

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఒ శ్రీనివాసులురెడ్డి

కల్పించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఒ శ్రీనివాసులురెడ్డి, మెడికల్ ఆఫీసర్లు, మండల విద్యాశాఖ అధికారులు సురేష్, రత్నశ్రీధర్, సిడిపిఓ ఇన్చార్జి మాణిక్యం, గ్రామ పంచాయతీలు విస్తరణ అధికారి మల్లికార్జునరావు, ఆర్డబ్ల్యుఎస్ ఎఇ, పంచాయతీ కార్యదర్శులు, ఎఎన్ఎంలు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, అంగన్‌వాడి సూపర్వైజర్లు పాల్గొన్నారు.

చిన్న నోట్లకోసం చిరు వ్యాపారుల ఇబ్బందులు

ప్రజాశక్తి - పర్చూరు

మండల కేంద్రమైన పర్చూరులో రూ.10, రూ.20 నోట్లు లేకపోవడంతో చిరు వ్యాపారస్తులు, కూరగాయలు, తోపుడు బండ్ల వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చిరు వ్యాపారస్తులు చిల్లర నోట్లు ఉంటేనే వస్తువులు ఇస్తామని అంటే వినియోగదారులు వెనుతిరిగి వెళ్తున్నారని, దీనివల్ల వ్యాపారం దెబ్బతింటుందని వాపోతున్నారు. ఆకుకూరలు అమ్మేవాళ్ల చిన్న నోట్ల కోసం ఇబ్బందులు పడుతున్నారు. వ్యాపారం జరగక సరుకు దెబ్బతింటుందేమోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏ కాయ కొందామన్న సగటున రూ.10, రూ.20, రూ.30 ఒక్కొక్క కాయ ధర ఉంటుందని రూ.100 ఇస్తే చిల్లర లేదంటున్నారని అంటున్నారు. మిగులు చిల్లర కోసం ఎక్కువ కొనుగోలు చేయాల్సి వస్తుందని వాపోతున్నారు. సంబంధిత అధికారులు పట్టించుకుని నోట్లు వెంటనే ప్రభుత్వం స్పందించి చిల్లర సమస్య పరిష్కరించాలని చిరు వ్యాపారస్తులు కోరుతున్నారు.

జులై 1న డాక్టర్స్ డే వేడుకలు

ప్రజాశక్తి - రేపల్లె

ఇండియన్ మెడికల్ అసోసియేషన్, మెడికల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ సంయుక్తంగా జులై 1న సాయంత్రం ఐదు గంటలకు భారతరత్న డాక్టర్ బిసి రాయ్ వర్ధంతి జయంతి సందర్భంగా డాక్టర్స్ డే వేడుకలు స్థానిక ఎంసీఎ హాలులో నిర్వహిస్తున్నట్లు ఐఎంఎ అధ్యక్షులు డాక్టర్ ఎన్‌బి రాజేంద్రప్రసాద్, కార్యదర్శి, కోశాధికారి డాక్టర్ వసంతం వీరరాఘవయ్య, ఎంసీఎ కార్యదర్శి పరుచూరి శ్రీనివాసరావు తెలిపారు. ఎంసీఎ హాలులో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఐఎంఎ, ఎంసీఎ ప్రతినిధులు మాట్లాడారు. సేవా, విద్యా వైద్య రంగాల్లో విశేష ప్రతిభ కనబర్చిన డాక్టర్లు, రిటైర్డ్ ఉపాధ్యాయులను సత్కరిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, డాక్టర్ గోపాలం శ్రీమన్నారాయణ, డాక్టర్ కె వీరశేలింగం, రెడ్ క్రాస్ ప్రతినిధి ఎ ప్రభాకరరావు, ఓరియంటల్ హై స్కూల్ రిటైర్డ్ హెచ్ఎం హరి అన్నయ్య శాస్త్రి హాజరవుతారని తెలిపారు. ఐఎంఎ, ఎంసీఎ సంయుక్తంగా రానున్న

విలేకర్ల సమావేశంలో ఐఎంఎ, ఎంసిఎ ప్రతినిధులు

రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో ఎంసీఎ ఉపాధ్యక్షులు జి బాపారావు, సహాయ కార్యదర్శి ఎన్ సత్యప్రసాద్, ఐఎంఎ ప్రతినిధులు డాక్టర్ ఎంవి సుబ్బారావు, ఎన్ రమేష్ బాబు, రెడ్ క్రాస్ ప్రతినిధులు ఎ ప్రభాకరరావు, సయ్యద్ కరిముల్లా, ఎంసీఎ మేనేజర్ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

గిరిజన విద్యార్థులకు పలకలు పంపిణీ చేస్తున్న దృశ్యం

పంగులూరు : రామకూరు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రామకూరు గ్రామంలోని గిరిజన విద్యార్థులకు శుక్రవారం పలకలు, రాత పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. హైదరాబాదులో నివాసం ఉంటున్న సాఫ్ట్ వేర్ ఇంజనీరు దంపతులైన భాను ప్రకాష్, రాజ్యలక్ష్మి దంపతుల సహాయంతో రామకూరు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా గ్రామ పెద్ద మానం హరిబాబు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన పిల్లలు చదువుకోవాలని అన్నారు. చదువు ద్వారానే పేదరికాన్ని, అసమానతలను తొలగించుకోవచ్చని అన్నారు. ట్రస్ట్ చైర్మన్ కొత్తూరు ప్రసాద్ మాట్లాడుతూ ట్రస్ట్ ద్వారా గ్రామంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని చెప్పారు. గిరిజన కాలనీ కూడా అనే సందర్భాల్లో సహాయక సహకారాలు అందించామని అన్నారు. భవిష్యత్తులో కూడా అభివృద్ధి కార్యక్రమాలకు ట్రస్టు ముందుంటుందని చెప్పారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు : మంత్రి

ప్రజాశక్తి-కొండపి

విద్యార్థులతో మాట్లాడుతున్న మంత్రి స్వామి

కొండపిలోని డాక్టర్ బిఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో సమస్యలను తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి తెలిపారు. గురుకుల పాఠశాలను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాలలోని వంటగది, డైనింగ్ హాలును, మరుగుదొడ్లు, స్నానాల గదులను, చుట్టుపక్కల పరిసరాలను పరిశీలించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ పాఠశాలలోని చెత్త చెదారాన్ని పారిశుధ్య కార్మికుల చేత తొలగించాలని తహశీల్దారు కిరణ్‌కుమార్‌కు సూచించారు. పరిసరాల పరిశుభ్రత శుభ్రం కోసం విద్యార్థుల చేత శ్రమదానం చేయించాలని ప్రిన్సిపాల్ అరుణకు తెలిపారు. మరుగుదొడ్లు, విద్యుత్ సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని డైరెక్టర్‌కు ఫోన్‌ద్వారా చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి మాజీ చైర్మన్ జి.రామయ్యచౌదరి, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

డయేరియా ప్రబలకుండా చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

జిల్లాలో డయేరియా ప్రబలకుండా చర్యలు చేపట్టాలని, వ్యాధి. పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని కలెక్టర్ ఎ..తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. కలెక్టర్ సమావేశ మందిరంలో స్టాప్ డయేరియా క్యాంపెయిన్‌పై జిల్లా టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్టాప్ డయేరియా క్యాంపెయిన్ జులై 1 నుంచి ఆగస్టు 31 వరకూ నిర్వహించాలన్నారు. ప్రస్తుతం జిల్లాలో వర్షాలు కురుస్తుండటంతో తాగునీరు కలుషితమయ్యే అవకాశం ఉందన్నారు. ఆ నీటిని తాగితే అతిసార, రక్త విరోచనాలు, టైఫాయిడ్ లాంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రజలు కొన్ని జాగ్రత్తలు పాటిస్తే ఈ వ్యాధులు బారిన పడకుండా కాపాడుకోవచ్చన్నారు. రెండు అంతకు మించి విరోచనాలు కావటంతో శరీరంలో నీటి శాతం తగ్గటం, అవసరమైన పోషకాలు నష్టపోవటం, శరీరంలో శక్తి కోల్పోవటం డయేరియా లక్షణాలని తెలిపారు. ఐదేళ్ళ లోపు చిన్నారులం దరినీ గుర్తించి ఆశ, ఎఎన్ఎంల ద్వారా ఒఆర్ఎస్ ప్యాకెట్లు అంద జేయాలన్నారు. ఐదేళ్ళ లోపు చిన్నారులు డయేరియాకు గురైతే సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి చికిత్స అందించాలన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో డయేరియా నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ డి.సురేష్ కుమార్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ మర్ధన్ ఆలీ, డిసిహెచ్ఎస్ డాక్టర్ సత్య నారాయణమూర్తి, జిజిహెచ్ డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ బాలాజీ నాయక్, డిఇఒ డి.సుభద్ర, ఐసిడిఎస్ పీడీ కె.మాధురి, డిపిఒ టి.ఉషారాణి, ఒంగోలు నగర పాలక సంస్థ సహాయ కమిషనర్ రవీంద్రరావు, ఎంహెచ్ఒ డాక్టర్ జి.మనోహర్ రెడ్డి, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎం.వీరయ్య చౌదరి, డిప్యూటీ డిఎం,హెచ్ఒ డాక్టర్ మాధవీలత, డిఐఒ డాక్టర్ పి.పద్మజ, డిపిఎం టి.వాణిశ్రీ, రిమ్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బి.తిరుమలరావు, ఐపిఆర్ డీడీ కె.గ్రేస్ లినోరా తదితరులు పాల్గొన్నారు.

ఈవిఎంల గోడౌన్ పరిశీలన

ప్రజాశక్తి -ఒంగోలు కలెక్టరేట్

ఈవిఎంలను పరిశీలిస్తున్న కలెక్టర్

స్థానిక మామిడిపాలెంలోని ఈవిఎం గోడౌన్ జిల్లా కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారీ శుక్రవారం తనిఖీ చేశారు. త్రైమాసిక తనిఖీలలో భాగంగా రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవిఎం గోడౌన్‌కు షట్టర్లకు వేసిన సీలును తెరచి లోపలి పరిస్థితిని పరిశీలించారు. ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికల్లో వినియోగించని (నాన్ పోల్డ్) ఈవిఎంల పరిస్థితిని ఆమె ప్రత్యక్షంగా చూసి అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. 1,600 నాన్ పోల్డ్ ఈవిఎంలు ఇక్కడ భద్రపరిచినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈవిఎంల పరిస్థితి, ఇక్కడ కల్పిస్తున్న భద్రత, సిసి టివిల ద్వారా పర్యవేక్షిస్తున్న విధానంపై ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. వీటికి సంబంధించిన నివేదికను ఎన్నికల సంఘానికి పంపుతామని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట ఇన్‌ఛార్జి డిఆర్ఒ వి.విశ్వేశ్వరరావు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్, టిడిపి నుంచి కాలేషా, బిజెపి నుంచి రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ నుంచి ఎస్‌కె.రసూల్, ఆమ్ ఆద్మీ పార్టీ నుంచి సుదర్శనరావు, జిల్లా ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బాపట్ల జిల్లా : బాపట్ల వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో ఈవిఎం గోడౌన్‌ను జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ సిహెచ్.శ్రీధర్ శుక్రవారం పరిశీలించారు. భారత ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు త్రైమాసిక సాధారణ పరిశీలనలో భాగంగా శుక్రవారం ఈవిఎంలను భద్రపరిచిన గోడౌన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా సిసి కెమెరాల పనితీరు, గోడౌన్‌కు వేసిన తాళాలు, సీళ్ళు, సంబంధిత దస్త్రాలను తనిఖీ చేశారు. ఈవిఎంల గోడౌన్‌కు నిరంతర భద్రత కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్. సత్తిబాబు, ఈవిఎం గౌడౌన్ ఇన్‌ఛార్జి ఎంవి. సుధాకర్ బాబు, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు సీతారామయ్య పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన బూచేపల్లి

ప్రజాశక్తి- ఒంగోలు కలెక్టరేట్

కలెక్టర్‌ను సన్మానిస్తున్న బూచేపల్లి

జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాను జిల్లా పరిషత్ చైర్పర్సన్ బూచేపల్లి వెంకా యమ్మ, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చం అందజేసి సత్క రించారు ఈ సందర్భంగా జిల్లా అభివద్ధిపై పలు విషయాల గురించి చర్చించారు.

బ్లెస్సీజాయ్

బ్లెస్సీజాయ్‌కి 2వ ర్యాంకు

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

నాగులుప్పలపాడు మండలం ఉప్పుగుండూరు గ్రామానికి చెందిన పుల్లా బ్లెస్సీజాయ్ పీజీ సెట్‌లో రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంకు సాధించింది బ్లెస్సీ జాయ్ కర్ణాటక రాష్ట్రంలోని మైసూర్‌లో బిఎ బిఇడి పూర్తి చేసింది. ఆంధ్రప్రదేశ్‌లో పీజీ సెట్‌రాషి 89 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంకు సాధించింది. ఉత్తమ ర్యాంకు సాధించిన బ్లెస్సీజాయ్‌ని తల్లి దండ్రులు, గ్రామస్తులు, సిపిఎం మండల కార్యదర్శి టి.శ్రీకాంత్ , కాకాని సుబ్బారావు, యు. వెంకటేశ్వర్లు అభినందించారు.

ఎంహెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డు-2024

ఎంట్రీలకు ఆహ్వానం

ప్రియమైన మిత్రులారా!

ప్రజాశక్తి దిన పత్రిక వ్యవస్థాపక సంపాదకులు మోటూరు హనుమంతరావు స్మృత్యర్థం పాత్రికేయ రంగంలో ఉత్తమ కృషి చేసిన జర్నలిస్టులను సత్కరించేందుకు ఎంహెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డును నెలకొల్పి రెండు దశాబ్దాలు దాటింది. కోవిడ్ కాలం మినహా ప్రతి యేటా క్రమం తప్పకుండా ఈ పురస్కారాన్ని ప్రజాశక్తి సాహితీ సంస్థ అందజేస్తూ వస్తున్నది. 2024 సంవత్సరానికి ఉత్తమ జర్నలిస్టు అవార్డు కోసం ఎంట్రీలను ఆహ్వానిస్తున్నది. సీనియర్ పాత్రికేయులు తెలకపల్లి రవి అధ్యక్షతన నాగార్జున యూనివర్సిటీ జర్నలిజం విభాగం అధిపతి ప్రొఫెసర్ జి అనిత, సీనియర్ జర్నలిస్టు నల్లి ధర్మారావుతో కూడిన త్రిసభ్య కమిటీ ఈ ఏడాది అవార్డు కోసం ఏదేని అంశంపై మానవాసక్తికర వార్తా కథనాలను ఎంట్రీలుగా ఆహ్వానించాలని నిర్ణయించింది. 2023 మే 1నుంచి 2024 జూన్ 18వ తేదీ వరకు తెలుగు దిన పత్రికల్లో ప్రచురితమైన మానవాసక్తికర కథనాలను మాత్రమే పంపాలి. ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన జర్నలిస్టులు ఎంట్రీలు పంపవచ్చు. ఎంట్రీతోపాటు ఇది నా సొంత రచన, ఎవరినీ అనుకరించినది కాదు అని స్వీయ ధ్రువీకరణ పత్రం జతచేసి పంపాలి. ఒక వ్యక్తి రెండు కథనాలకు మించి పంపకూడదు. తమ దృష్టికి వచ్చిన ఇతరుల కథనాలను ఎవరైనా సూచించవచ్చు కూడా. ప్రజాశక్తి సంస్థ జర్నలిస్టులు ఈ విభాగంలో పంపనవసరం లేదు. ఎంట్రీలు 2024 జులై 18 నాటికల్లా మాకు అందేట్లు చూడాలి. కవర్‌పై 'ఎం హెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డు-2024 కోసం' అని స్పష్టంగా పేర్కొనాలి. ఇ-మెయిల్ ద్వారా కూడా పంపవచ్చు. అవార్డు విజేతకు 2024 ఆగస్టులో జరిగే ఎంహెచ్ స్మారకోపన్యాస సభలో జ్ఞాపిక, రూ.10 వేలు నగదు ఇచ్చి సముచిత రీతిలో సత్కరించడం జరుగుతుంది.

ఎంట్రీలు పంపాల్సిన చిరునామా

ప్రజాశక్తి సాహితీ సంస్థ,
ప్రజాశక్తి భవనం, అమరారెడ్డి కాలనీ,
తాడేపల్లి, గుంటూరు జిల్లా,
పిన్‌కోడ్-522501, ఇ మెయిల్
అడ్రస్: psmhaward@gmail.com

కార్యదర్శి

(ఎంవిఎస్ శర్మ)
ప్రజాశక్తి సాహితీ సంస్థ